# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 2, జూన్ 2023 | 16 పేజీలు


2 లో..



మన ఊరు మన బడి సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి 16 లో..

# తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధం

**జిల్లాలో నేటి నుంచి 22 వరకు ఉత్సవాలు**

**రోజు వారి కార్యక్రమాలకు సమన్వయ అధికారుల నియామకం**

**నేడు జిల్లా కార్యాలయంలో పతాకావిష్కరణ చేయనున్న మంత్రి కేటీఆర్**

సిరిసిల్ల బ్యూరో, జూన్ 01, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లా దశాబ్ది ప్రగతితో పాటు తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని...చాటేలా జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతవరణంలో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి 22 వరకు జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామాల నుంచి జిల్లా స్థాయి వరకు ఏ రోజు ఏ కార్యక్రమం చేపట్టాలో, కార్యక్రమాలను సమన్వయం చేసే అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నియమించి ఇప్పటికే దిశానిర్దేశం చేశారు.













# తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధం

మొదటి పేజి తురువాయి..

గ్రామాలలో, నియోజకవర్గాలు, జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులందరిని సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతవరణంలో నిర్వహించి విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్సవాలు ప్రారంబం కానున్న శుక్రవారం మంత్రి కెటిఆర్ జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి పతాకావిష్కరణ చేసి దశాబ్ది ఉత్సవాల్లో ప్రసంగించనున్నారు. దశాబ్ది ఉత్సవాలకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.

**- 3న రైతు దినోత్సవం**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని 57 రైతు వేదికల క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం జాతీయ గీతాలాపనతో ప్రారంబం చేయాలి. రైతుల వేదికలను మామిడి తోరణాలు, పువ్వులు, సీరియల్ బల్బులతో అలంకరించాలి. రైతు వేదికల ప్రాంగాణాల్లో, హాల్‌లోపల, క్లస్టర్ పరిదిలో వ్యవసాయ రంగంలో సాదించిన విజయాలపై ప్లెక్సీలు, పోస్టర్‌లు ఏర్పాటు చేయాలి. ఉత్తమ రైతులను ప్రొత్సహించడం కోసం సన్మానాలు, వ్యవసాయ రంగంలో జరిగిన సంపూర్ణ ప్రగతి ఉచిత విద్యుత్, రైతుబంధుతో రైతుకు కలిగిన లబ్దిని వివరించానున్నారు. క్లస్టర్ పరిదిలోని గ్రామాలకు వచ్చిన వ్యవసాయ శాఖ ద్వారా వచ్చిన నిధుల గురించి వివరించాలి. రైతు భీమాతో రైతు కుటుంబానికి కలిగిన మేలు, రైతులందరితో సామాహిత బోజనం ఏర్పాటు చేయనున్నారు.

**ఈ నెల 4న సురక్షా దినోత్సవం..:** జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో పోలీస్ శాఖ ఆద్వర్యంలో పెట్రోలింగ్ కార్స్, బ్లూకోర్ట్సు, ఫైర్ వెహికల్స్ ర్యాలీ నిర్వహించనున్నారు. రెండు పట్టణాల్లో సాయంత్రం ప్రజలు, ప్రజాప్రతినిదులు, పోలీస్ సిబ్బందితో సభ నిర్వహించనున్నారు.

**ఈ నెల 5న విద్యుత్ విజయోత్సవం...** జిల్లాలో సెస్ పరిధిలో రైతులు, వినియోగదారులు, విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి విద్యుత్ రంగంలో సాదించిన గుణాత్మ మార్పును సభల్లో వివరించాలి. ప్రతి గ్రామంలో విద్యుత్‌కు సంబందించిన విషయాలు తెలిసేలా ప్లెక్సీ నాడు, నేడు పద్దతిలో ఏర్పాటు చేయాలి. విద్యుత్ రంగంలో సెస్ సాదించిన విజయాలు గురించి బుక్‌లెట్ నివేదిక తయారు చేసి పంపిణీ చేయాలి. ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం వెచ్చించిన మొత్తం నిధులు, ఇతర రంగాలకు ఇస్తున్న సబ్సీడిలు తదితర వాటిని పొందుపర్చాలి.

**ఈ నెల 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవం..** జిల్లా పరిశ్రమల కేంద్రం ఆద్వర్యంలో జిల్లాలోని పారిశ్రామిక వేత్తలతో టెక్స్‌టైల్ పార్క్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశాలు నిర్వహించాలి. టిఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపన, అనుమతు సులభతరమైన విషయాన్ని ప్రస్తావించాలి

**- ఈ నెల 7న సాగునీటి దినోత్సవం...** సాగునీటి రంగంలో సాదించిన ప్రగతిని వివరిస్తూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ కేంద్రాలలో వెయ్యి మందితో సభ నిర్వహించాలి. ఇరిగేషన్ రంగంలో జరిగిన ప్రగతిని వివరిస్తూ ప్రపంచంలో అతి పెద్దదైన ఎత్తిపోథల కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, జిల్లాలో అత్యదిక సంఖ్యలో చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్బ జలాలు గణనీయంగా పెరిగిన విషయం తెలియజేయాలి.

**ఈ నెల 8న ఊరూర చెరువుల పండుగ...**

గ్రామ పంచాయితీలు, నీటి పారుదల శాఖ ఆద్వర్యంలో గ్రామంలోని పెద్ద చెరువు వద్ద సాయంత్రం 5 గంటలకు చెరువుల పండుగ నిర్వహించాలి. డప్పులు, బోనాలు, బతకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా బయలుదేరాలి. చెరువు గట్టుపై పండుగ వాతవరణం ప్రతిబింబించేలా ముగ్గులు, తోరణాలతో అలంకరించాలి. నాయకులు, ప్రజలు కలిసి చెరువు కట్టమీద సహపంక్తి బోజనాలు చేయాలి

**ఈ నెల 9న సంక్షేమ సంబురాలు..** సిరిసిల్ల, వేములవాడ నియోజవర్గాల్లో ప్రభుత్వం అందించిన ఆసరా పించన్లు, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులతో 1000 మందికి తగ్గకుండ పాల్గొనేలా సభ నిర్వహించాలి.

**ఈ నెల 10న సుపరిపాలన దినోత్సవం...** జిల్లా కేంద్రంలో పరిపాలన సంస్కరణల ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా కలిగన మేలును వివరించాలి. కొత్తగా జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీలు, రెవెన్యూ డివిజన్ వివరాలతో కరపత్రం తయారు చేసి పంపిణీ చేయాలి. ఇరిగేషన్ పంచాయితీ రాజ్, ఆర్అండ్‌బి, మిషన్ భగీరథ, హెల్త్, విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల పునర్ వ్యవస్థీకరించిన తీరుతెన్నులను తద్వారా పరిపాలన సుగమమై ప్రజలకు చక్కని సేవలు అందుతున్న విదానాన్ని వీటి ప్రబావంతో ప్రజా జీవితంలో వచ్చిన మెరుగుదలపై నివేదిక తయారు చేయాలి.

**ఈ నెల 11న సాహిత్య దినోత్సవం ..** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉర్దూ, తెలుగు కవులచే జిల్లా స్థాయి కవి సమ్మేళనం నిర్వహించాలి. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాదించిన ప్రగతి కవితలు, జిల్లా స్థాయి కవి సమ్మేళనంలో చదివిన కవితలతో కవితా సంకలనాన్ని ప్రచురించాలి.

**ఈ నెల 12న తెలంగాణ రన్..** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ కేంద్రాల్లో యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం 6 గంటలకు తెలంగాణ రన్ నిర్వహించాలి. ఈ రన్ కార్యక్రమం పోలీస్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించాలి. ప్రత్యేకంగా బెలూన్స్ ఎగురవేయాలి.

**ఈ నెల 13న మహిళ సంక్షేమ దినోత్సవం..** సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ కేంద్రాల్లో మహిళా సదస్సు నిర్వహించాలి. ఈ సదస్సులో అంగన్‌వాడి టీచర్స్, సెర్ప్ సిబ్బంది తదితరులు మొత్తం వెయ్యి మందికి తగ్గకుండ చూడాలి. బీడి



కార్మికులకు, ఒంటిరి మహిళలకు పించన్లు, కళ్యాణ లక్ష్మి, ఆరోగ్య లక్ష్మి, కెసిఆర్ కిట్‌లు, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిల, పోలీస్ శాఖలో 33 శాతం రిజర్వేషన్‌లు, మార్కెట్ కమిటిల్లో రిజర్వేషన్, మహిళలకు విఎల్ఆర్, షీటిమ్స్, విహబ్ ఏర్పాటు, మహిళ ఉద్యోగిణులకు ప్రసూతి సెలవులు పెంచిన విషయం తదితర వాటిని వివరించాలి. ఈ సమావేశాల్లో మహిళలతో ఎక్కువగా మాట్లాడించాలి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు, కెజిబివిలు, రెసిడెన్షియల్ స్క్యూల్స్, పాఠశాలల గురించి వివరించాలి. ఈ సమావేశంలో మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలి.

**ఈ నెల 14న వైద్యారోగ్య దినోత్సవం..** కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, సిఎంఆర్ఎస్ లబ్దిదారులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, నూతన మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీల విద్యార్థులను ఆహ్వానించి సభ నిర్వహించాలి. జిల్లాలో వైద్య రంగంలో సాదించిన అద్బుత ప్రగతిని పెర్కొనాలి. మెడికల్ కాలేజి, బస్తీ దవాఖానాలు, కంటి న్యూట్రీషన్ కిట్లు, కెసిఆర్ కిట్లు, ఎంసిహెల్‌లు, మాతా శిశు సంరక్షణ సేవలు, పెరిగిన మౌలిక వసతుల గురించి వివరించాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయాలి. ఉత్తమ ఆశా వర్కర్, ఉత్తమ ఎఎన్ఎం, ఉత్తమ స్టాఫ్‌నర్స్, ఉత్తమ ల్యాబ్ టెక్నిషియన్, ఉత్తమ డాక్టర్లను సన్మానించాలి.

**ఈ నెల 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం..** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ ముందు జాతీయ జెండా ఎగురవేయాలి. అనంతరం పల్లె ప్రగతి ద్వారా గ్రామానికి వచ్చిన నిదులు వివరాలు, సంక్షేమ పథకాల సంబందించిన వివరాలను ప్రకటించాలి. గ్రామంలో పారిశుద్యం, పచ్చదనం గణనీయంగా మెరుగుపడిన తీరును వివరించాలి. జాతీయ స్థాయిలో సాదించిన అవార్డుల వివరాలన తెలుపాలి. గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి గురించి ప్రజా సంక్షేమం, పంచాయితీ రాజ్ ద్వారా వస్తున్న నిధుల వివరాలతో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలి.

**ఈ నెల 16న పట్టణ ప్రగతి దినోత్సవం...** జిల్లాలోని మున్సిపాలిటీల ఆద్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేయాలి. పట్టణ ప్రగతి ద్వారా పట్టణానికి వచ్చిన నిధుల వివరాలు, సంక్షేమ పథకాల ద్వారా పట్ణణ ప్రజలకు జరిగిన లబ్దిని, పట్టణాల్లో నిర్మించిన మౌలిక వసతుల వివరాలను ప్రకటించాలి. పారిశుద్యం, పచ్చదనం గురించి వివరించాలి. టిఎస్‌బిపాస్ చట్టం తెచ్చి సులువైన నిర్మాణ అనుమతుల ప్రక్రియ లాంటి అంశాలను హైలెట్ చేయాలి. ఉత్తమ మున్సిపాలిటీ, వార్డు కౌన్సిలర్లకు, చైర్‌పర్సన్‌లకు, ఉద్యోగులకు సన్మానం చేయాలి.

**ఈ నెల 17న గిరిజనోత్సవం...** జిల్లాలోని ఆయా గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహించాలి. గిరిజనుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి వివరించాలి. గిరిజనుల తండాలకు, గూడాలకు గ్రామ పంచాయితీ హోదా కల్పించిన తీరును, విద్యా, ఉద్యోగాల్లో ఎస్టీల రిజర్వేషన్ పది శాతం ప్రముఖంగా ప్రస్తావించాలి. సమ్మక్క సారలక్క జాతరను రాష్ట్ర జాతరగా నిర్వహిస్తున్న తీరును దీనికోసం బారిగా నిధులు వెచ్చిస్తున్న తీరును వివరించాలి.

**ఈ నెల 18న తెలంగాణ నీళ్ల పండుగ..** ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పాత్రికేయ మిత్రులు, వివిద ప్రజలతో అగ్రహారంలోని మిషన్ భగీరథ పిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్మంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమం నిర్వహించాలి. నీటిని శుభ్రపరుస్తున్న తీరును వివరించాలి. ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా అవతున్న తీరును వివరించాలి. తాగునీటి ఎద్దడి ఉన్న తీరును ప్రస్తావిస్తూ మిషన్ భగీరథ ద్వారా ఆ సమస్యను సంపూర్ణంగా పరిష్కరించిన విదానాన్ని అద్బుతంగా తెలిజేయాలి.

**ఈ నెల 19న తెలంగాణ హరితోత్సవం..** జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలి. నర్సరీలను సందర్శించాలి. మొక్కలు నాటే కార్యక్రమం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లోను నిర్వహించాలి. అటవీ శాఖ ఆద్వర్యంలో జిల్లాలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున జరిగిన కృషిని వివరించాలి.

**ఈ నెల 20న తెలంగాణ విద్యాదినోత్సవం...** జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు, అన్ని గురుకుల పాఠశాలలు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, అగ్రికల్చర్ తదితర విద్యా సంస్థల్లో ఉదయం పతాక వందనం చేయాలి. అనంతరం విద్యా రంగంలో సాదించిన విజయాలను పెర్కొనాలి. ప్రారంబోత్సవానికి సిద్దంగా ఉన్న మన ఊరు మన బడి పాఠశాలల ప్రారంబోత్సవాన్ని నిర్వహించాలి. – ఈ నెల 21న అద్యాత్మిక దినోత్సవం జిల్లాలోని దేవలయాలు, మసీదులు, చర్చీలు ఇతర ప్రార్థన మందిరాలను అలంకరించాలి. దేవాలయాల్లో వేద పారాయణం, మసీదులు, చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలి. ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ప్రత్యే భక్తి కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు అందరు పాల్గొనాలి.

## ఎఎంసి మాజీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన మంత్రి కెటిఆర్

**ముస్తాబాద్, ప్రభాతవార్త**



ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కొమ్మట రాజమల్లు తండ్రి నర్సయ్య గత మూడు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మంత్రి కెటిఆర్ కొమ్మట రాజమల్లు, ఆయన కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ జూకంటి వెంకటేశ్వర్ రావు కుటుంబీకులను పరామర్శించిన రోజునే మిమ్మల్ని పరామర్శించాల్సి ఉండగా, చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల ఆ రోజు పరామర్శించలేక పోయానని, అందుకు మన్నించాలని పదే పదే వారి కుటుంబ సభ్యులను కోరారు. వారి ఇంటిని చూసి, వారి పెద్ద కొడుకు ఆరోగ్య పరిస్థితిని చూసి చలించిన మంత్రి కెటిఆర్ ఎంపిపి శరత్‌ను పిలిచి వారి బాగోగుల గూర్చి చూసుకోవాలని ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎంపిపి జనగామ శరత్ రావు అన్నారు. దళిత నాయకుడు రాజమల్లు కుటుంబాన్ని మంత్రి కెటిఆర్ పరామర్శించడానికి రావడంతో ఊరు మొత్తం కదలి రావడం విశేషం.

## ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

**పెద్దపల్లి, ప్రభాతవార్త**



పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట్ గ్రామంలోని కోట రజిత రమేష్ గౌడ్ కూతురు శృతి వివాహానికి, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని పొన్నాల స్వరూప కీ॥శే రాములు కూతురు ప్రేమల వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించిన ఆయన కెసిఆర్ సేవాదళం నాయకుల ద్వారా ఆర్థిక సహాయం పంపారు. కార్యక్రమంలో కాట్నపల్లి ఎంపిటిసి పొన్నాల వనిత అంజయ్య, మాజీ సర్పంచ్ మాతంగి రాజయ్య, కెసిఆర్ సేవా దళం ముత్తారం గ్రామ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా నాయకులు బొద్దుల సాయినాథ్, దాసరి సంపత్, సంతోష్, భారత్, పొన్నాల తిరుపతి, అజయ్, ప్రభాకర్, సాగర్, కిరణ్, ప్రశాంత్, రమేష్, శ్రీనాథ్, ప్రవీణ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ గద్దె కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త**

మండలంలోని సేవాలాల్ తండా గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను కూల్చడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ న ఆయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈ రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరిపే అర్హత ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అలాంటి తాము ఈ తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా చేద్దామని ప్రతి గ్రామంలో తెలంగాణ తల్లి, సోనియా గాంధీకి పాలాభిషేకం చేస్తూ జెండావిష్కరణ చేద్దామని అనుకుంటే ఈ రోజు వీళ్లు అడ్డుకుంటున్నారని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నేరుగా ఎదుర్కొనే సత్తా లేక ఇలా కాంగ్రెస్ పార్టీ గద్దెలు కూల్చడం సిగ్గుచేటని అన్నారు. మేము తలుచుకుంటే ఇంతకు మించి చేయగలం కానీ మాకు సంస్కారం ఉందని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నీతి మాలిన పనులు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, కార్యదర్శులు పెద్దిగారి ఎనివాస్, మిరియాల్కార్ శ్రీనివాస్, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు వెలుముల రాంరెడ్డి, వేముల సత్యం గౌడ్, దీటి నర్సింలు, ఆరుట్ల మహేష్ రెడ్డి, ఆగుళ్ల రాజేశం, మాజీ సర్పంచ్ ఒరగంట తిరుపతి, ఉచ్చిడి బాల్ రెడ్డి, మున్య నాయక్, అనమేని రాజు, గూడెం బాలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్ల విజయ్ రెడ్డి, గన్నె భాను, శివ, ప్రశాంత్, వెంకట్రావ్‌పల్లె రాజు, కరుణాకర్, కిషన్, నవీన్ తదితరులున్నారు.



## రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి

**- గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, దశాబ్ది ఉత్సవాల అబ్జర్వర్ శ్రీధర్**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :





జూన్ 2వ తేది నుంచి నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, దశాబ్ది ఉత్సవాలను అధికారులందరూ సమన్వయంతో పనులు నిర్వహించి విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, దశాబ్ది ఉత్సవాల అబ్జర్వర్ శ్రీధర్ అన్నారు. గురువారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, డిఎఫ్‌వో సునీల్‌తో కలిసి దశాబ్ది ఉత్సవాలపై జిల్లా, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదిన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంతోపాటు 22వ తేది వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. 21 రోజులపాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాలు, కార్యచరణ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని అమరవీరులకు నివాలులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా అభివృద్ధిపై ముఖ్య అతిథిచే ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖల స్టాళ్లు ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం చేయాలని తెలిపారు. 21 రోజులపాటు ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రకారం ప్రభుత్వ శాఖలతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజాప్రతినిధులు సమన్వయం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. గడిచిన 9 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిపై ప్రతీ గ్రామంలో ప్రచారం చేసేవిధంగా ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించాలని, షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీల సంక్షేమం, దళిత బంధు పథకాలపై ప్రచారం చేయాలని తెలిపారు.

## బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

**- బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు**

సారంగాపూర్, ప్రభాతవార్త :



అభం, శుభం తెలియని చిన్నారులతో భిక్షాటన

చేయించే తల్లితండ్రులపైన కఠిన చర్యలు తప్పవని బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు అన్నారు. గురువారం సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) పరిసర ప్రాంతాల్లో పిల్లలతో భిక్షాటన చేస్తున్న తల్లితండ్రులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పసిపాపలకు ఎంతో భవిష్యత్తు ఉందని, వారి హక్కులను హరించి వారితో భిక్షాటన చేయించడం నేరమన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ.విజయలక్ష్మి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న భిక్షాటన చేసే బాల బాలికలను గుర్తించి వారికి పాఠశాలలో గాని, వసతి గృహాలలో గాని చేర్పించాలని ఆదేశించడంతో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి బాల, బాలికలందరినీ పాఠశాలలో చేర్పించనున్నట్లు ఆయన తెలిపారు. లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామానికి చెందిన గుమ్మడి నడిపెన్న, గంగాలక్ష్మి దంపతులు కలిసి వారి బాబుతో కనిపించడం జరిగింది. పోషణ భారమై తల్లితండ్రులు వారి పిల్లల్ని పోషించడం భారమైనట్లయితే తమకు అప్పగించాలని కోరారు. బాలల సంక్షేమ సమితి ఆదేశాలమేరకు పిల్లలకు మంచి విద్య వసతులు కల్పించి వసతి గృహంలో చేర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆ తల్లితండ్రులకు దత్తత ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ముధోల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదిన నిర్మల్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం, బహిరంగ సభ ఉంటుందని, మండలం నుంచి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రతీ గ్రామానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గం ప్రతీ గ్రామానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాన్ని పర్యటించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో గురువారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. రోడ్ నెంబ్ 6నందు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతు ఉన్నాయని, విద్యుత్ పోల్స్, విద్యుత్ తీగల ద్వారా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడం, పలు సమస్యలను మున్సిపల్ చైర్మెన్‌కు పలువురు విన్నవించారు. మున్సిపల్ చైర్మెన్ అక్కడి ప్రాంతంను పరిశీలించి, సంబంధిత అధికారులకు తెలియజేసి, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో పట్టణంలోని వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీసవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 1 ప్రభాతవార్త

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శేపూరి రవీందర్ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, గ్రామీణ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, పల్లపు బుద్ధుడు, కోళ్ల స్వామి, పల్లె వెంకన్నగౌడ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, చికిలంమెట్ల అశోక్, కుక్కల నాగరాజు, పీక వెంకన్న, నర్రా గోపాల్‌రెడ్డి, నర్రా మాధవి, మర్రి హరీష్‌రెడ్డి, చంద్రయ్య, గంజి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన వార్డు సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన అధికార పార్టీ వార్డు సభ్యులు బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన అధికార పార్టీ వార్డు సభ్యులు కొప్పుల శ్రీను, నవీన్, మాజీ ఉప సర్పంచ్ తెడ్డు గోపాల్‌తో పాటు పలువురు నాయకులు గురువారం బీజేపీలో చేరారు. వారికి కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరడమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలో వీడీసీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామ దేవత ఊరడమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం గ్రామస్థులు తెల్లవారుజామున మంగళ హారతులు, దొంతులు, భాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య దేవతాపూజ, హోమం, ప్రాణ ప్రతిష్ట, హారతి నిర్వహించారు. మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు గుంజలోళ్ల నారాయణ, ఉపాధ్యక్షుడు ఆనందరావు పటేల్, కార్యదర్శి నారాయణ, కోశాధికారి మైత్రి సాయినాథ్, పోశెట్టి, గ్రామ సర్పంచ్ రాజేందర్, ఎంపిటిసి దేవోజి భూమేష్, మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్, మాజీ సర్పంచ్ అనిల్, సంగోళ్ల పోతన్న, ఇడేపోల్ల పోశెట్టి, ఒరుగంటి పోశెట్టి, ముదుగుల రాందాస్, భూమన్న, మేకల మధు, విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఖానాపూర్, ప్రభాతవార్త :

రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పెంబి మండల రైతులకు జీలుగు విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీలుగు పంటతో భూసారం పెరుగుతుందని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల శంకర్, గజేందర్, పెంబి మండల సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వార్డుల సందర్శన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వార్డు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వార్డు సందర్శనలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 30వ వార్డులోని కాల్వగడ్డ ప్రాంతం, గడి బురుజు ఏరియాల్లో మన ఇంటికి -మన సంజయన్న కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ వార్డు ప్రజల సమస్యలు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు పండిత్‌రాజేశ్వర్‌లతో పాటూ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహాయం

కథలాపూర్, ప్రభాతవార్త



బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామంలో గల రాముల వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాముల వారిని దర్శించుకొని అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ నిర్మాణానికి రూ. 10వేల ఆర్థికసహాయం అందజేయగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయన్నారు. ఈ విధంగా ఉన్న కళాశాలలు, పాఠశాలల వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఉందని, అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

మునగాల, జూన్ 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3న మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించే రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తొగరు రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున మండలంలోని రైతులు, వివిధ హోదాల్లో ఉన్న రైతు సమన్వయ సమితి సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బడిబాటలో భాగస్వాములవుతాం

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త



బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు తాము కూడా భాగస్వాముల వుతామని సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు అన్నారు. గురు వారం మండల పరిధిలోని ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాల్సిన భాద్యత ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులపై కూడా ఉందన్నారు. మన ఊరు మన బడి అనే దృక్పథంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలన్నారు. మన ఊరు మన బడి ద్వారా వచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బడి బాటలో ఉపాధ్యాయులకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయరాణి, ఎస్ఎంసి చైర్మన్ ప్రసాద్, ఉపాధ్యాయులు ఖాసిం, స్వాతి విజయ, చంద్రకళ, రమణ, జయమ్మ, శివపార్వతి, రామేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త



మండల పరిధిలోని గోండ్రి యాల గ్రామంలో విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బండారు శేషయ్యకు చెందిన పాడి గేదె పంట పొలంలో ఉన్న కరెంట్ తీగలు తగిలి మృతి చెందింది. శేషయ్య మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం పంట పొలంలో విద్యుత్ తీగలు తెగిపడ్డాయని మేతకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గేదెకు వెర్లు తగిలి మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 70 వేల వరకు ఉంటుందని తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గేదె మృతి చెందిందని సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత ్వం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగ క్రమబద్దీకరణతో జీవితాల్లో వెలుగు

అనంతగిరి, జూన్ 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించడంతో మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఫార్మాసిస్టు శైలజ పోస్టులు రెగ్యులర్ అయ్యాయి. ఈ సందర్భంగా గురు వారం వైద్య సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యగం క్రమబద్దీకరిస్తూ సీఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఇది తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించిన సీఎం కెసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, త్రిపురవరం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్ రాగమౌనిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కోరుట్ల, ప్రభాతవార్త



గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్సెసీ , ఇంటర్ పరీక్షల్లో మెరిట్ సాధించిన గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు గురువారం అందజేశారు. ఎస్సెస్సీ ఫలితాల్లో 10/10సాధించి మండల టాపర్ తోడేటి హాసిని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 466/470 2వ ర్యాంకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 975/1000 మండల టాపర్‌గా పోతుగంటి రష్మిత నిలిచారు. ఈ ముగ్గురు విద్యార్థులకు మెరిట్ మెమెంటో, మెడల్, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపా కోరుట్ల మండల కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన యోగా శిక్షణా తరగతులు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లోని ముదిరాజ్ సంఘ భవన ఆవరణలో గత వారం రోజుల నుండి కొనసాగుతున్న శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. యోగా గురూజీ రంజిత్ మాట్లాడుతూ మానసికంగా ఒత్తిడి లేకుండా ఉన్నప్పుడే శారీరకంగా ప్రతి మనిషి క్షేమంగా ఉంటారని, శారీరకంగా ప్రతి మనిషి క్షేమంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు వ్యాయామంతో పాటూ యోగా నేర్చుకొని, యోగా అవగాహన కలిగి ఉండాలని సూచనలిచ్చారు. అనంతరం స్వేచ్ఛ సాహిత్య -సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురూజీని బుద్దిని చిత్రపటమిచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాస భూమయ్య, కొక్కుల శ్రీనివాస్, అంబటి శంకర్, నగునూరి ప్రసాద్, అంబటి అర్జున్, బద్ది రాజనర్సయ్యలు పాల్గొన్నారు.

## అభినందన సర్టిఫికేట్ అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సీయం కప్ ఖోఖో పోటీలలో వాసం నవీన్‌కుమార్ టెక్నికల్ ఆఫీసర్‌గా పాల్గొన్నారు. ఖోఖో క్రీడలను విజయ వంతంగా ఆడించినందుకు గానూ నవీన్‌కుమార్‌కు అభినందన సర్టిఫికేట్‌ను స్పోర్ట్ అధారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైస్ఓ సుధాకర్‌రావు, ఖోఖో రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, తెలంగాణ రి ఫ్రి బోర్డు కన్వీనర్ సూర్యప్రకాష్‌లు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# పేద ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య**

*చందుర్తి, ప్రభాతవార్త :*

పేద ప్రజల ఆరోగ్య భద్రతే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్యలు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూ రైన 4 చెక్కులను బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్య క్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయ కులతో కలిసి గురువారం లబ్ధిదారులకు ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా కృషిచేస్తుందన్నారు. సీఎం సహాయనిధి నుండి మండల కేంద్రానికి 4 మంది లబ్ధిదారులకు 87 వేల రూ పాయలు చెక్కులను అందించ డం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ప్రత్యేక చొరవతో ఈ సీఎం ఆర్ఎఫ్ నిధులు మంజూర య్యాయని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమీల బేగం, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బిఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, కొమురె శంకర్, మంచె రాజేశం, కేసిరెడ్డి నర్సా రెడ్డి, బాబా, చెప్యాల గణేష్, బండారి నర్స య్య, కాదాసు లక్ష్మణ్, దయ్యాల నారాయణ, పూదరి శ్రీనివాస్, సింగారపు గంగారెడ్డి, పాల నర్స య్య, నరేష్, మోహన్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ నాయకులను జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ నాయకులు అయిల్నేని వెంకటేశ్వరరావు,నాయకులు,రిటైర్డ్ ఎంఈవో నారాయణ గార్ల జన్మదినం సందర్బంగా క్యాంపు కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## సిసిరోడ్డు పనులు ప్రారంభించిన తుంగూర్ సర్పంచ్ శ్రీమతి జితేంధర్‌యాదవ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి టెంపుల్ సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ గుడిసె శ్రీమతిజితేంధర్‌యాదవ్.ఇట్టి పనిని మంజూరు చేయించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆడేపు మల్లేశ్వరితిరుపతి,ఉప సర్పంచ్ పూడురి రమేష్,మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి బీబా,ఆలయ కమిటీ అధ్యక్షులు కొల్లూరి ప్రభాకర్,వార్డు సభ్యులు ఆడేపు సరోజనమల్లేషం,రామగిరి రాజేశం,చుంచు ప్రమీల,గుడిసె గంగవ్వ,దండికే భాగ్యవ్వ,ఉయ్యాల శంకరమ్మ,బెత్తపు రామన్న,బండారి అనురాధ,ఆలయ పాలకవర్గం,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2023-24వ విద్యా సంవత్సరంలో మొదటి దశ ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థునులు అడ్మిషన్లు పొందాలని కళాశాల ప్రిన్సిపల్ డా.గోలి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 1న బిఎస్సీ, ఎంపిసి, ఎంఎస్‌టిసిఎస్ జూన్ 2న బిజెడ్సి,ఎంజెడ్సి జూన్ 3న ఫుడ్‌సైన్స్, బికామ్ సిఎలో ప్రవేశాలు పొందాలని పేర్కొన్నారు.10వ తరగతి మెమో ఇంటర్ హాల్ టికెట్, మెమో టియుజీసెట్ 2023 హాల్ టికెట్,కులం,ఆదాయం బోనోఫైడ్ సర్టిఫికేట్లు,ఆధార్‌కార్డు,5 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు,రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో వచ్చి తమ కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు. గొల్లపల్లిరోడ్ జగిత్యాలలోని ఎబిసి కన్వెన్షన్ హాల్ పక్కన గల మా కళాశాల నూతన భవంతిలో అడ్మిషన్లు పొందగలరన్నారు.మరిన్ని వివరాలకు ప్రిన్సిపల్ నెంబర్లు 837400563,డిఈవో 9000364889 నెంబర్లను సంప్రదించండి.

## ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన వేద పండితులు

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణంలో భాగంగా ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులను వేద పాఠశాల గురువు, ఆధ్యాత్మికవేత్త,వేద పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు తన శిష్య బృందంతో పర్యవేక్షించారు.వేద పండితులు ఆలయంలో ఆలయ పరిస రాల్లో జరుగుతున్న ఉపాలయాలు,మెట్లు,ప్రహరీ గోడ,స్టోర్, యాగ శాల, గోశాల,నీటి ట్యాంకు నిర్మాణాలను వైష్ణవ ఆగమశాస్త్ర పద్దతిలో నిర్మా ణాలు చేపట్టాలని,ఇప్పటి వరకు నిర్మాణం జరిగిన తీరు ఒక క్రమ పద్దతిలో నిర్మాణం జరిగిందని,ఇకపై జరగబోయే నిర్మాణాలకు,ప్రతిష్టాపన ఖర్చులకు ధన వస్తు రూపేనా సమకూర్చుకోవాలని నిర్మాణ కమిటీకి సభ్యులకు, గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది.ప్రజలు,భక్తులు అన్ని విధాలుగా సహకరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ భూమిపూజ

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని కొత్తపేటలో అత్యంత వైభవంగా నిర్మిస్తూ శంకుస్థాపనలో పాల్గొన్న బ్రహ్మశ్రీ గుగ్గిళ్ల పురుషోత్తమచారి,శాశ్వత పూజారి బ్రహ్మశ్రీ ఉట్నూరి గణేషా చార్యులు,వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి శంకుస్థాపన కార్యక్రమం,హోమ గుండాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కొత్తపేట్ సర్పంచ్ కొమ్ము రాంబాబు,ఉప సర్పంచ్ గోనె లక్ష్మి-గంగారెడ్డి,శ్రీ సీతారామాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ న్యాతరి మల్లేషం,కోశాధికారి అట్ల జగన్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ఉప్పు గండ్ల సంతోష్,గురుస్వామి,బొమ్మరవేణి రాజేశం,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తూకుంట్ల తిరుపతిరావు,హనుమాన్ భక్తులు,ఆలయ నిర్మాణంపై చూపిస్తున్న శ్రద్ధ సంతోషం కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## కుల సంఘ భవనాలకు ప్రొసిడింగ్ అందజేత

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలంలోని కుల సంఘ భవనాలకు రూ.2.36 కోట్ల ప్రొసిడింగ్ పేపర్లను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చే పథకాలు వేరే రాష్ట్రాల్లో అమలవుతున్నాయో చూడాలని,ఓటు వేసే సమయం దగ్గరకు వచ్చిందని,కల్లబొల్లి మాటలు,చెబితే ఎవ్వరు వినవద్దని కొండగట్టు అభివృద్ధికి గత ప్రభుత్వాలు ఏమి చేయలేవని,కానీ సిఎం కెసిఆర్ రూ.600 కోట్లు కొండగట్టు దేవస్థానం అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కృష్ణరావు,జెడ్పిటిసి ప్రశాంతి,గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదెలు మృతి



*వెల్గటూర్,ప్రభాతవార్త :*

విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో గురువారం జరిగింది.సర్పంచ్ పడిదాం బుచ్చమ్మ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పడిదాం చంద్రమౌళి,కాటు రవికి చెందిన పాడి గేదెలు గ్రామ శివారులో మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు క్రిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలు తగిలి మేత మేస్తున్న పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లె ఈ ప్రమాదం జరిగిందని సర్పంచ్,బాధితులు ఆరోపించారు.ఒక్కొక్క గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాదితులు తెలిపారు.

## అంజా గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ముస్తాబాద్ మండల సీనిర్ బిజెపి నాయకులు మెరుగు అంజా గౌడ్‌కు కాషాయ కండువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా అంజా గౌడ్ మాట్లాడుతూ పార్టీలో తనకు ప్రాధాన్యం ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అభ్యర్థిగా పార్టీ ఆదేశం మేరకు ఏ స్థానానికైనా పోటీ చేయడానికి సిద్ధమేనని, పార్టీని మండలంలో బలోపేతం చేయడానికి పదవీ ఉన్న లేకున్నా కృషి చేస్తానని అంజా గౌడ్ తెలిపారు.

మెటుపల్లి వార్త

# పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం

**-ప్రజలపై, పిల్లలపై దాడి చేస్తున్న వైనం**
**-గాయాలపాలై భయపడుతున్న పరిస్థితి**
**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

వీధి కుక్కల వీధుల్లో సంచరిస్తూ ఈ మధ్యన ప్రజలపై దాడి చేసిన సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. మెట్‌పల్లి పట్టణంలోని వార్డుల్లో ఆయా వీధుల్లో కూడా వీధి కుక్కల దాడిలో ప్రజలు, విద్యార్థులు, యువత గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కడికైనా ద్విచక్రవాహనంపై, కాలినడకన వెళ్ళే పరిస్థితిలో కుక్కలు ఉన్నట్టుండి మీది మీదికి వచ్చి దాడి చేస్తూన్నాయి. కుక్కల బెడదతో ఒంటరిగా వెళ్ళే పరిస్థితి లేకుండా ప్రజలు ఎవరో ఒకరి తోడుతో వెళ్తున్నారు. కొన్ని కుక్కలు వెంబడించి



మరి దాడి చేస్తున్నాయి. కుక్కలు గాయపరచగా కొందరు ఆసుపత్రి వెళ్ళి ప్రథమ చికిత్స, వైద్యం చేయించుకుని తీవ్రమైన బాధతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల కుక్కలు గుంపులుగా ఏర్పడి ఒంటరిగా వెళ్ళే వ్యక్తులపై, విద్యార్థులపై ఏకగుంపుగా అరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ వెంబడిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఇంటి ఆవరణలో కూర్చున్న, నిలబడి ఉన్న వ్యక్తులపై, పిల్లలపై ఎక్కడి నుండో వచ్చిన కుక్కలు దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. ఇట్టి వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా, గాయపరిచిన మున్సిపల్ ఆధికారులు చర్యలు తీసుకోక పోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధితా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించడానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని రేగుంట కెనాల్‌పై కట్ట మసీదు ఆలీ ప్రాంతంలో ఇంటి ఆవరణలో కూర్చుని ఆడుకుంటున్న బాలుడు ఉమర్‌పై వీధి కుక్క బుధవారం రాత్రి సమయంలో దాడి చేసి గాయపరిచింది. కాగా ఉమర్‌పై కుక్క దాడిలో చేయి, భుజాలు, కాళ్ళకు గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ కుక్క కాటు ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడంతో జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళారు. ఇట్టి దాడిలో బాలుడికి తీవ్ర గాయాలవ్వగా కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు.

## సిరిపూర్‌లో దశాబ్ది ఉత్సవాల కరపత్రాల పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ సందర్భంగా నేటి నుండి నిర్వహించబోయే దశాబ్ది ఉత్సవాలను పురస్కరించకుని మండలంలోని సిరిపూర్ గ్రామంలో సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ ఆయల ప్రాంగణంలో దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈమేరకు సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ నేటి నుండి ఈనెల 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామ పంచాయితీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వివాహానికి అండగా గ్రామ సేవా సమితి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన పేదింటి అమ్మాయి ఇల్లెందుల రాజేశ్వరి వివాహానికి అండగా నిలుస్తూ గ్రామ సేవా సమితి సభ్యులు వివాహ ఖర్చు నిమిత్తం రూ.10116లను ఆర్థిక సాయంగా రాజేశ్వరికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి సభ్యులు ఏలేటి లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మామిడాల రాకేష్, కచర్ల రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు, పారిశుద్ధ్య కార్మికులకు రాగిజావ పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎఎన్ఎం, ఆశావర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులకు రాగిజావను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ తెలంగాణ రీజినల్ హెడ్ శ్రీకాంత్, జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ అధికార ప్రతినిధి దశరథరెడ్డి, ఎంపిఒ జగదీష్, ఎస్ఎంసి చైరె ్మన్ ఎదులాపురం శంకర్, ఈవో భూమేశ్వర్, కారోబార్ ముద్దం ప్రవీణ్, జటోత్ రాజేష్ నాయక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం జరిగిన సహస్ర సురేందర్‌ల వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఓడేడు గ్రామంలో రిపోర్టర్ పొలం చిరంజీవి స్వాతి కుమార్తె నూతన వస్త్ర అలంకరణలో పాల్గొనిచిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల బిజెపి ఇన్‌ఛార్జి బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, కోరబోయిన మల్లిక్, కురుమ శేఖర్, గుడిసె వంశీ తదితరులున్నారు.

## స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రతి వ్యక్తి స్వయం ఉపాధి కోసం ఏదో ఒక్క ఉపాధిమార్గం కోసం చిన్న చిన్న వ్యాపారం చేసుకుని ఆర్థికాభివృద్ధి పొందాలని నిర్మల్ జిల్లా కోర్టు పిపి గుడ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ బుడుత సుదర్శన్ నూతన హోటల్‌ను పిపి గుడ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స ్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ నాంపల్లి వెంకటాద్రి, ఇజపు రాజరెడ్డి, రాధారపు దేవదాసు, బండమిది గంగాధర్, రాధారపు ప్రభాకర్, శ్రీనివాస్, రమేష్, రాజేష్, ఇంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ శివారులో కారు, ద్విచక్ర వాహనం ఢీ

**-ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ శివారులోని తిరుమల ఆపార్ట్‌మెంట్ సమీపంలో రోడ్డు ప్రమాదం గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే...అపార్ట్‌మెంట్ సమీపంలోని రహదారిపై రాంగ్ రూట్‌లో అత్యధిక వేగంతో వచ్చిన కారు ఓ ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టింది. ఇట్టి ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు హుటహుటిన బాధితుడిని మెట్‌పలి ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానికుల సమాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజల మన్ననలు పొందేలా పని చేయడం పోలీసుల లక్ష్యం

**- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందేలా పని చేయడం పోలీసుల లక్ష్యమని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. రామగుండం పోలీస స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి కిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయోగించి కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించనిన వివరాలను అడిగి తెలుసుకొని జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పాతనేరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతీ ఒక్కరూ ప్రవర్తించాలని సూచించారు. డిసిపి వెంట రామగుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐ శరణ్య ఉన్నారు.

## విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శిగా బెజ్జారపు శ్రీకాంత్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలం విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శిగా వేములకుర్తి గ్రామానికి చెందిన బెజ్జారపు శ్రీకాంత్ నియమిస్తూ గురువారం జిల్లా అధ్యక్షుడు లక్కాకుల సద్గురు నియమపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘ సభ్యుల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలువురు సంఘ సభ్యులు శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడి నిర్మాణానికి విరాళం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ నూతన గుడి నిర్మాణానికి ఇటుక్యాల మల్లయ్య 31,016 రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందించిన దాతను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, తీర్థాల మల్లయ్య, అల్లం లక్ష్మి రాజ్యం, పెట్టెం లింగయ ్య, తీర్థాల స్వామి, గ్రామస్తులు బగ్గని శ్రీనివాస్, ఉగ్గె కొమురయ్య, బగ్గని స్వామి, తదితరులున్నారు.

## పోటీల్లో పాల్గొనుటకు జూన్ 6లోపు నమోదు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర దశాబ్ధి వేడుకల సందర్భంగా నిర్వహించే సాహిత్య దినోత్సవంలో పాల్గొనేందుకు ఆసక్తి గల కవులు, కవయిత్రిలు జూన్ 6లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషలో అయితే జూనియర్ కళాశాలల పెద్దపల్లిలో సునీల్ కుమార్ ముబైల్ నెంబర్ 9849263284 వద్ద, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ పెద్దపల్లిలో ఉర్దూ బాషలో అయితే జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ పెద్దపల్లి ముబైల్ నెంబర్ 9440008814నకు తెలంగాణ ఆస్తిత్వము, తెలంగాణ ప్రగతి అంశాలపై తమ కవితలు సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. గడువు తరువాత వచ్చే పేర్లు అంగీకరించబడవని, ఈ అవకాశాన్ని జిల్లాలోని కవుతు, కవయిత్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

**- బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి**

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్, అంకుశాపూర్, బస్వాపూర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్లను మంత్రి కేటిఆర్ ఆదాయ వనరుగా మార్చుకున్నాడని ఆరోపించారు. ఇక్కడి సంపదను దోచుకునుడు తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఫైర్ అయ్యారు. దోచుకోవడంలో పంచభూతాలను సైతం మంత్రి కేటిఆర్ వదలడం లేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు కానీ కల్వకుంట్ల కుటుంబంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగు ఉద్యోగాలు ఇచ్చుకున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండేందుకు సబ్బండ వర్గాలు కదలి వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీకి బీటలు పారుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. రైతుల వద్దు కొనక, వడ్లకు సరైన మద్దతు ధర రాక అన్నదాతలు ఆగమవుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అప్రజాస్వామిక పాలనను చూసిన ప్రజలు విసిగిపోయారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా రైతు సెల్ కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, రైతు సెల్ మండల అధ్యక్షులు పొన్నాల పర్శరాం, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటీసీ విన్నపానికి స్పందించిన రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్

**- ధాన్యాన్ని తరలించేందుకు కొనుగోలు కేంద్రాలకు లారీలు సరఫరా**

**- సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపిటిసి బైరినేని రాము**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము బుధవారం నాడు రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిటిసి విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించిన వారు జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు ఫోన్ చేసి కొనుగోలు కేంద్రాలకు లారీలు తరలించేలా చొరవ తీసుకోవాలన్నారు. అందులో భాగంగా గురువారం చిన్న లింగాపూర్ కొనుగోలు కేంద్రానికి రెండు లారీలను పంపించడం పట్ల ఎంపిటిసి రాము రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్‌సింగ్‌కు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు రవీందర్‌సింగ్ చూపిన చొరవపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండలశాఖ అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్ ఆధ్వర్యంలో పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి రామాగౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బీసీలకు గౌరవం దక్కుతుందంటే పర్శ హన్మాండ్లు ఘనత అని అన్నారు. బీసీల హక్కుల సాధనకై నిర్విరామంగా కృషిచేస్తున్న వ్యక్తి అని, బీసీలకు ఏ సమస్య వచ్చినా పోరాటం చేసే వ్యక్తి హన్మాండ్లు అని పేర్కొన్నారు. పర్శ హన్మాండ్లు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, బీసీ యువజన నేత నేరెళ్ల అనిల్‌గౌడ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, నాయకులు కనకయ్య, ఆకునూరి దేవయ్య, రంగు రాజు, ఒగ్గ బాలలింగం, సత్తయ్య, లింగం నరేష్, గుంటి వెంకటేష్, ప్రవీణ్, బండి

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

*రామగిరి-ప్రభాతవార్త*



రామగిరి మండలం బేగంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,రైతుబంధు సమితి అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్ చేతుల మీదుగా బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేశారు.బేగంపేట గ్రామానికి చెందిన సముద్రాల చంద్రయ్య అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ:56,000 మంజూరయ్యాయి.జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు అతనికి గ్రామపంచాయతీ వద్ద చెక్కును అందించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ,సింగరేణి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిఎం లు ఆర్జీత్రీ,ఏపీఏ

*రామగిరి-ప్రభాతవార్త*



జూన్ 2వ తేది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం,5వ తేది సింగరేణి సంబరాలు రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరగనున్నాయి.వేడుకలకు సంబంధించి స్టాల్స్,వంటలు చేసే స్థలం,భోజనాలు చేసే ప్రదేశాలను జిఎం ఆర్జీత్రీ ఎ.మనోహర్,ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు.ఏర్పాట్లను ఘనంగా నిర్వహించడానికి సివిల్,ఎలక్ట్రికల్, పర్సనల్ తో పాటు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం జి.రఘుపతి,పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్,ఫారెస్ట్ డీజీఎం బి.కర్ణ,డీజీఎం పద్మరాజు,సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ ఈ.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## రైతుబంధు అధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ

**జిల్లా రైతుబంధు అధ్యక్షుడు గడ్డం నర్సయ్య**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా రైతుబంధు సంఘం అధ్యక్షుడు గడ్డం నర్సయ్య అన్నారు.గురువారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గడ్డ నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవిర్భా వేడుకలను ఈ నెల 3న అన్ని రైతు వేదికలు వ్యవసాయ కేంద్రంగా వ్యవసాయ శాఖ అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను,ఉచిత కరేంటు, రైతుబంధు, రైతు బీమా, తదితర పథకాల విశిష్టతను తెలియాజేసేలా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులందరితో కలిసి సామూహికంగా భోజనాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్ల వ్యవసాయ అధికారి భాస్కర్,గోపాల్‌రావు, లచ్చిరెడ్డి, రాజిరెడ్డి, సిరిసిల్ల పట్టణ రైతుబందు అధ్యక్షుడు అగ్గిరాములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు నిలయం తెలంగాణ

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ రమేష్, ఎంపిటిసి గుగ్గిళ్ళ లావణ్య ఆంజనేయులు, ఆర్ఐ మధు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి అధ్యక్షుడు, ముస్తాబాద్ మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం వృద్ధులకు రజక సంఘం నాయకులు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కరాజు శ్రీనివాస్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీనివాస్, మహిపాల్, మల్లేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువత చిత్తు



**మానసికంగా నరకం అనుభవిస్తున్న తల్లిదండ్రులు**

**- గంజాయికి అలవాటు పడుతున్న యువకులు**
**- అమాయకులను వ్యాపారంలోకి దింపుతున్న స్మగ్లర్లు**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** యువత భవితవ్యం వ్యసనాలకు బానిస అవుతుంది. ఇది మత్తు కోసం ఆరాట పడుతున్న యువత పలురకాల డ్రగ్స్‌ను ఆశ్రయిస్తుంది. కిక్కు కోసం పలురకాల పదార్థాల వైపు మొగ్గుచూపుతున్నారు. రేటు ఎక్కువైనా పర్వాలేదు కానీ మత్తు ఎక్కువ కావాలంటూ తాపత్రయపడుతున్నారు. అందులో భాగంగా గం'జాయ్'కి అలవాటు పడుతున్నారు. గంజాయిని సిగరెట్లలో ఎక్కించి ఎంజాయ్ చేస్తున్నారు. మెట్‌పలి ్ల పట్టణంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో గంజాయి విక్రయాలు , వాడకం జోరుగా కొనసాగుతున్నాయి. మత్తు కోసం వ్యసనాల బారిన పడుతున్న యువతను ఆసరాగా చేసుకున్న కొందరు వ్యక్తులు గంజాయిని సరఫరా చేసి కాసులు సంపాదించుకుంటున్నారు. యువతకు అలవాటు చేసి తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులతో పాటు కొందరు పేరొందిన వ్యక్తుల పిల్లలు కూడా అలవాటు పడితమ భవితను గంజాయికి బానిస చేస్తున్నారు. గంజాయి మత్తు గురించి జోరుగా చర్చ జరుగుతుంది.

**విస్తరిస్తున్న విష సంస్కృతి...:** కొందరు స్మగ్లర్లు గంజాయిని యువతకు అందజేసేందుకు పాన్‌షాప్‌లు, బెల్ట్‌షాపులు, కిరాణా షాపులను అడ్డాలుగా ఎంచుకుంటున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని కుంట ఏరియా, డిఎస్పి ఆఫీస్ పక్కన, రైల్వే ట్రాక్, ఎస్సారెస్పి కెనాల్ ఇలాంటి పలు ప్రాంతాలతో పాటు డివిజన్‌లోని ఇబ్రహీంపట న్ం, మల్లాపూర్, మెట్‌పల్లి మండలాల్లోని ప్రధాన కూడళ్ళలో పాన్‌షాప్‌లో కిరాణా షాపులు గంజాయి విక్రయాలకు అడ్డాలుగా మార్చుకుంటూ ఉన్నట్లు సమాచారం. ఆయా ఆడ్డాలతో ముందుగానే సిగరెట్లలో ఉన్న పొగాకు వాటిని బయటకు తీసి అందులో గంజాయి ఆకుని చొప్పించి సిగరెట్ల వారిగా రేట్లు నిర్ణయిస్తారు. తమకు తెలిసిన యువతకు మాత్రమే ఆ సిగరెట్లను విక్రయిస్తారు. కాగా కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులను, ఈజి మనీకి అలవాటు చేసి ఈ వ్యాపారంలోకి దింపుతున్నారు. కళాశాలలోకి, స్కూల్‌లోకి కూడా ఈ విష సంస్కృతి విస్తరించడంతో ఒక విద్యార్థిని చూసి మరొకరు గంజాయికి అలవాటు పడిపోతున్నారు. అంతేకాదు అలా అలావటు చేసేలా విద్యార్తులను వ్యాపారులు ప్రోత్సాహిస్తున్నారు. అలా దానికి బానిసైన విద్యార్థులు తమ వద్ద నగదు లేకుంటే సంబంధితా గంజాయి వ్యాపారులకు బైండోవర్ అయిపోతున్నారు. వారి వ్యాపారంల భాగస్వాములుగా చేరుతున్నారు. యువత వ్యసనాన్ని అసరాగా చేసుకుంటున్న స్మగ్లర్లు మరికొంత డబ్బు ఆశ చూపి వారిని రవాణాకు వినియోగిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలో డివిజన్‌లో పట్టుబడిన సంఘటనల్లో పలువురు విద్యార్థులు ఉండడమే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**శివారు ప్రాంతాలు అడ్డాగా...:** గంజాయి మత్తుకు అలవాటైన యువత పట్టణ శివారు ప్రదేశాల్లో ఏకాంతంగా దమ్ము కొట్టేందుకు సిద్దపడుతున్నారు. ఉదయాన్నే కళాశాలకు అని చెప్పి బయల్దేరిన విద్యార్థులు కొందరు శివారు ప్రాంతాల్లో తమ స్నేహితులతో కలిసి గంజాయి సేవిస్తున్నారు. మరికొందరు గంజాయికి అలవాటు పడిన యువత ప్రత్యేకంగా అద్దెకు గదులను తీసుకుని అందులో ఆయా పనులు ముగించుకుంటున్నారు.మరికొందరు రొడ్లపైకి వచ్చి గొడవలకు దిగుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. మెట్‌పల్లి పట్టణ శివారులో అడ్డాలుగా విద్యార్థులు కొందరు హైదరాబాద్ నుండి హుక్కా పాట్స్‌ను తీసుకవచ్చి గదుల్లో హుక్కా కొడుతున్నారు. అంతేకాదు హుక్కా ఫ్లేవర్లు గా గంజాయిని కూడ కలిపి మత్తును ఆస్వాదిస్తున్నారు.

**నరకం అనుభవిస్తున్న తల్లిదండ్రులు...:** గంజాయిని నిత్యం వాడటం వల్ల దానికి పూర్తిగా బానిస అవుతున్న వారు చివరకు ఆది లేకపోతే ఉండలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బానిసలుగా మారిన వారిలో యూపి రియా (ఉన్నది లేనట్లుగా...లేనిది ఉన్నట్టుగా...మైకంలో తేలిపోతు ఉండడం)కు గురవుతున్నారు. దీనికి సాధారణంగా సిగరెట్లు, హుక్కాలో కలిపి మత్తును ఆస్వాదిస్తున్నారు. దానివల్ల డిప్రెషన్‌లోకి వెళ్లడం, యగలైట్టికి లోనుకావడం, జ్ఞాపక శక్తిని కొల్పోవడం వంటివి జరుగుతాయి. మానసిక స్థితి సరిగా లేకపోవడం, మలబద్దకం, మతిభ్రమించిన వాడిలా లక్షణాలుంటాయి. కాగా తమ పిల్లలు గంజాయికి అలవాటు పడినట్లు ఇంట్లోని తల్లింద్రులకు తెలిసిన బయటకు చెప్పుకోలేక అందోళన చెందుతున్నారు.కొంతమంది తల్లిదండ్రులు అలవాటుపడిన పిల్లలకు కౌన్సిలింగ్ ఇప్పించిన మళ్ళీ అదే బాటలో నడవడంతో మానసికంగా నరకం అనుభవిస్తున్నారు. అంతేనా మరికొందరు యువత ఇళ్ళల్లో తమ తల్లిదండ్రుల పై దాడులకుదిగే పరిస్థితి డివిజన్‌లో నెలకొంది. అంతే కాదు దానికి అలవాటు పడిన యువత పోలీసులను సైతం లెక్కచేయడం లేదన్న వాదన వినిపిస్తోంది. వారు అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తారు అన్న భావనలో కొందరు యువత ఉన్నట్లు వినిపిస్తోంది. కాగా ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని, శివార్లలో నిఘా పెంచి గంజాయి దమ్ము కొడుతున్న యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు మేలు జరిగేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలి

**- జిల్లా కలెక్టర్‌కు డిసిసి అధ్యక్షులు ఆది విజ్ఞప్తి**



**వేములవాడ, ప్రభాతవార్త :** జిల్లాలోని రైతులకు మేలు జరిగేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. గురువారం వేములవాడలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం, మంచిర్యాల నుంచి వచ్చే ధాన్యం లారీలను దిగుమతి చేస్తున్నారు కానీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సిరిసిల్ల ప్రాంతాల నుండి వెళ్తున్న ధాన్యం లారీలను దిగుమతి చేసుకుంటలేరని అన్నారు. 3, 4 రోజులుగా ఇక్కడి రైతులు పంపిన ధాన్యం లారీలు దిగుమతి కావడం లేదని రైతుల సమస్యలను ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైస్ మిల్లర్లకు తగు ఆదేశాలు జారీ చేసి రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలును ఆయా గ్రామాలలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## ఎకో ఫ్రెండ్లీ అవార్డులో మొదటి స్థానంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి


**- కాయకల్పలో మూడవ స్థానం**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి రాష్ట్రంలో 86.19 శాతం మార్ క్ స తో ఎకో ఫ్రెండ్లీ అవార్డులో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్‌రావు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 100 ప్రాంతీయ దవాఖానాలు ఉండగా మూడు అంచల విధానంలో ఈ అవార్డుకు ఎంపిక చేస్తారన్నారు. ప్రధానంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, పరిశుభ్రత పరిసరాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, వ్యర్థాల సేకరణ, విద్యుత్ వినియోగం, పచ్చదనానికి, ప్లాస్టిక్ రహిత ప్రాధాన్యత ఇలా దాదాపుగా 10 విభాగాల్లో పరిశీలించి మార్కులు ఇస్తారు. వంద మార్కులకు గాను వేములవాడ ప్రాంతీయ దవాఖాన 86.19 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఎకో ఫ్రెండ్లీ అవార్డుకు మొదటి స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన ప్రాంతీయ దవాఖానకు ప్రభుత్వం 5 లక్షల నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు. ఈ నగదు బహుమతి ఆసుపత్రి అభివృద్ధి నిమిత్తం వాడుకోవాల్సి ఉంటుంది అన్నారు. మంత్రులు కేటిఆర్, హరీష్‌రావు, ఎమె ్మల్యే రమేష్‌బాబు, కలెక్టర్ అనురాగ్ జయంతిల ప్రోత్సాహంతోనే ఈ అవార్డును సాధించగలిగినట్లు మహేష్‌రావు తెలిపారు. అలాగే డాక్టర్లు, సిబ్బంది సహకారం కూడా వెన్నంటే ఉందని తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులను గౌరవించాలి

**ఓదెల,ప్రభాతవార్త :** ఓదెల మండలం కొలనూరులో పోస్ట్ ఆఫీస్ వద్ద ఉద్యమ రథసారథి,ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉద్యమకారులను గౌరవించాలని సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం రాసి పోస్టు ద్వారా పంపించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్యయాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల చిరకాల సప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అఖండ భారత 29 రాష్ట్రంగా ఏర్పడిన జూన్ 2 దినోత్సవం సందర్భంగా రాష్ట్రం కోసం ప్రాణాలను ఆర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని తమ బతుకులు పక్కన పెట్టి రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులను న్యాయం చేయాలని కేసిఆర్ ను కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్నా కేసిఆర్ రాష్ట్రం రావగడం గల కారణమైన ఉద్యమకారులను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ 13 సంవత్సరాల కష్టానికి ప్రతిఫలం లేకుండా పోయిందని ఉద్యమకారులు మనస్థాపానికి గురవుతున్నారని కొంతమంది ఉద్యమకారులైతే బతకడానికి కూడా చాలా కష్టంగా ఉందని ఆర్థికంగా చాలా నష్టపోయారని కెసిఆర్ కనీసం ఇప్పుడైనా ఉద్యమకారుల గురించి ఆలోచించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వచ్చి 9 సంవత్సరాలు పూర్తవుతున్న ఉద్యమకారులకు కనీసం గౌరవం లేదని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులను భాగ్యసమ్యం చేయాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్షన్లు వస్తున్న సందర్భంగా ఉద్యమకారులు చాలామంది అసమతితో ఉన్నారని వారికి న్యాయం చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.



## కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ పరిధిలో 43 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 43లక్షల రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్‌లను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్థానిక గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పాలన కొనసాగుతుందని అన్నారు. పేదింటి యువతి పెళ్లి ఆర్థిక భరోసా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ అని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, పెంట రాజేష్, బాలరాజ్‌కుమార్, జెట్టి జ్యోతి రమేష్, కల్వచర్ల క్రిష్ణవేణి, జంగపల్లి సరోజన, నాయకులు కలువల సంజీవ్, జెవి రాజు, కాల్వ శ్రీనివాస్, పిల్లి రమేష్, దొమ్మేటి వాసు, పర్లపల్లి రవి, మండ రమేష్ తదితరులున్నారు.



# రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 2 నుంచి 22 వరకు 21 రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో 21 రోజుల పాటు ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ప్రెస్ మీట్‌లో వివరించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా 21 రోజుల పాటు ప్రతీ రోజూ నిర్వహించే కార్యక్రమాలను సంబంధించి ముందస్తున ప్రణాళికలను రూపొందించి, సంబంధిత అధికారులతోపాటు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించి నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా శాసన మండలి ప్రభుత్వ చీఫ్ తానిపర్తి భాను ప్రసాద్ రావు విచ్చే ఉదయం 8.45 గంటలకు ఎంపిడిఓ కార్యాలయం వద్ద గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి, జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉదయం 8.58 గంటలకు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. జూన్ 3న రైతు దినోత్సవం, జూన్ 4న సురక్ష దినోత్సవం, 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, జూన్ 6న పారిశ్రామిక ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూర చెరువుల పండుగ, 9న సంక్షేమ సంబురాలు, 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం, 12న తెలంగాణ రన్, 14న వైద్య ఆరోగ్య దినోత్సవం, 15న ప్రగతి దినోత్సవం, 16న మున్సిపల్ ప్రాంతాల్లో పట్టణ ప్రగతి, దినోత్సవం, 17న గిరిజన గ్రామాల్లో గిరిజన ఉత్సవం, 18 మంచినీళ్ల పండుగ, 19న హరితోత్సవం, 20న తెలంగాణ విద్యా దినోత్సవం, 21న ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరులకు నివాళితో దశాబ్ధి ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో, లోకల్ కేబుల్ ఛానెళ్లలో లైవ్ టెలికాస్ట్‌లు చేసి 21 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా సహకరించాలని కోరారు.

# రెండవ ఓటర్ల జాబితా సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో రెండవ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, జూన్ 23 వరకు బూత్ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహణ చేపట్టాలని, ఆగస్టు 2 నుంచి ఆగస్టు 31 వరకు నూతన ఓటర్ల న మోదు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, ఎన్నికల డిటి ప్రవీణ్, బిఆర్ఎస్ ప్రతినిధి అచ్చె వేణు, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బిఎస్‌పి పార్టీ ప్రతినిధులు గోపాల్ యాదవ్, సత్తూరి అనిల్, తెదేపా పార్టీ ప్రతినిధి అక్కపాక తిరుపతి తదితరులున్నారు.

# శ్రీ భక్త మార్కండేయ ఆశీస్సులు ప్రజలపై ఉండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కులస్థులు నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ భక్త మార్కండేయ విగ్రహాన్ని వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా ప్రతిష్టాంచారు. మంగళవారం ప్రారంభమైన ఉత్సవాలు నేటి ప్రతిష్టాపనతో ఉత్సవాలు ముగిశాయి. ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అర్చకులు భక్త మార్కండేయ విగ్రహాన్ని ప్రతిష్టాపించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్టాపన మహోత్సహంలో పెద్దపల్లి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పద్మశాలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. గ్రామంలో పద్మశాలి కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్సీ ఎల్.రమణ శాసనమండలి నిధుల నుంచి 10 లక్షలు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి,ఎమ్మెల్సీ ఎల్.రమణకు పద్మశాలి కులస్థులుఎ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ గొప్ప శివ భక్తుడని ఆయన జీవిత చరిత్ర ఎంతో ప్రసిద్ధిగాంచిందన్నారు. భక్త మార్కండేయ వారసులుగా పద్మశాలీలు మాటకు కట్టుబడి నిలబడే వ్యక్తులు అన్నారు. శ్రీ భక్త మార్కండేయ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడి పంటలు సమృద్ధిగా అభివృద్ధి చెందాలని పిల్లాపాపలు చల్లగా ఉండే విధంగా ఆ భక్త మార్కండేయ ఆశీర్వాదం ఉండాలని కోరారు. పద్మశాలి కులస్థులకు గ్రామంలో కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్సీ ఎల్.రమణ శాసన మండలి నిధుల నుంచి పది లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష-అనిల్,పిఎసిఎస్ చైర్మెన్ గజవెల్లి పురుషోత్తం,మాజీ ఎఎంసి చైర్మెన్ జిన్నా రమచంద్రారెడ్డి,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి-రాజు,పద్మశాలి కులస్థులు సబ్బని రాయమల్లు,వోడ్నాల శ్రీనివాస్,గోలి సుధాకర్,చేరాల శంకర్, ఆడెపు శ్రీనివాస్,మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, మహిళలు, పద్మశాలి కులస్థులు తదితరులు పాల్గొన్నారు.



# సంజీవని ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**జమ్మికుంట, ప్రభాతవార్త:** జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఉడుగుల సురేష్ తన వైద్య వృత్తిని చేపట్టి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించడమే లక్ష్యంగా సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 200 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మా ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం ఉందని, పాయిజన్ కేసులు, పాము కాటు కేసులకు అత్యవసర చికిత్స అందిస్తామని ఆయన తెలిపారు. వైద్యాన్ని వ్యాపార ధృక్పథంతో కాకుండా సేవా ధృక్పథంతో పని చేస్తున్నామని, రోగి సంక్షేమమే లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల

# పోస్టర్ ఆవిష్కరించిన ఎసిపి, సిఐ




**జమ్మికుంట, ప్రభాతవార్త:** జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను హుజూరాబాద్ ఎసిపి కె.వెంకట్ రెడ్డి, జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్‌లు ఆవిష్కరించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి వెంకట్ రెడ్డి, సిఐ బర్పాటి రమేష్ మాట్లాడుతూ ఈ నెల 4న పోలీసు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 2న పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. 3న వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో దశాబ్ధి ఉత్సవాల వేడుకలు, 4న పోలస్ కమీషనరేట్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల ప్రదర్శన, 8న చెరువుల పండుగ, 22న పోలీస్ అమరవీరులకు నివాళి అర్పించి, మౌనం పాటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితులను, ఆవిర్భావం తరువాత జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సింగరేణి ఆర్జీ Iలో 92శాతం బొగ్గు ఉత్పత్తి

- ఘనంగా దశాబ్ధి వేడుకలు నిర్వహిస్తాం - ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 నుంచి మే నెలలో 3,92,808 టన్నులకు గాను 3,59,596 టన్నులతో 92శాతం బొగ్గు ఉత్పత్తి జరిపినట్లు జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి వేడుకలను ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్థానిక జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 5న ఉదయం 7.15 గంటలకు జిఎం ఆఫీస్‌లో జెండా ఆవిష్కరణ, 8.30గంటలకు సింగరేణి ప్రగతి రన్, జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ రకాల స్టాల్స్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానోత్సవం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపాకరు. అనంతరం ఆర్జీ 1 ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణాపై, ఓవర్ బర్డెన్ తొలగింపు, రక్షణ, సివిల్, పర్సనల్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులు రాంమోహన్, బానోతు సైదులు, కె.చంద్రశేఖర్, ఆంజనేయులు, లక్ష్మినారాయణ, బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అభిలాష్, ఎన్‌వి.రావు, అనిల్ గబాలే, రమేష్, కుమార్, నెహ్రు, తిరుపతి, దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.



# రాష్ట్ర అవతరణ ఉత్సవాలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలి





**ములుగు, జూన్ 1, ప్రభాతవార్త :**

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవి, టిఎస్ఎంఎస్, సంక్షేమ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుండి 22 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సమన్వయకర్తలతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం ద్వారా 125 పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు కుర్చీలు, బెంచీలు, డిజిటల్ బోర్డులు, గ్రీన్ బోర్డులు, గ్రంథాలయాలు, ఆటవస్తువులు, మరుగు దొడ్లు, మంచి నీటి వనరులు వంటి మౌళిక సదుపాయాలు అందుబాటులో వస్తున్న నేపథ్యంలో వాటి గురించి తల్లి దండ్రులకు తెలియజేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల చేత విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని కోరారు. మన ఊరు మన బడి పథకం కింద పూర్తి అయిన పాఠశాలలను ప్రారంభించాలని ఆయన తెలిపారు. తెలంగాణ చరిత్ర సంస్కృతి, ఉద్యమం, కవులు, కళలు సాహిత్యం ప్రతిబింబించే విధంగా రోజు వారి కార్యక్రమాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. జూన్ 2 వ తేదీన అన్ని పాఠశాలల్లో, మండల విద్యా వనరుల కేంద్రంలో, భవిత కేంద్రంలో తల్లిదండ్రుల, ప్రజా ప్రతినిధులు సమక్షంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలని తెలిపారు. అనంతరం తెలంగాణ అమరుల త్యాగం గురించి, రాష్ట్ర అవతరణ గురించి, తెలియజేయాలని, విద్యా విభాగంలో పాఠశాల ప్రగతిని వివరించాలని కోరారు. జూన్ 11 వ రోజున పౌర సంబంధ శాఖ వారు నిర్వహించే కవి సమ్మేళనం లో ఉపాధ్యాయులు పాల్గొనాలని, 14 వ తేదీన జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రగతిని తెలిపే ప్రాజెక్టు నమునాల తయారీ మరియు ప్రదర్శన, 15 వ తేదీన జంగాలపల్లి నుండి రామప్ప దేవాలయం వరకు 10 కిలో మీటర్లు తెలంగాణ ప్రగతి యాత్ర దీనిలో 100 మంది ఉపాధ్యాయులు పాల్గొనాలని తెలిపారు. జూన్ 16 న మండల పరిధిలోని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహణ, 19 న జిల్లా స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. 20 వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో విద్యా దినోత్సవం నిర్వహిస్తామని, గ్రామ స్థాయిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నినాదాలు చేస్తూ పాటలు పాడుతూ, అమరులను స్మరిస్తూ గ్రామ వీధులలో తిరుగుతూ పాఠశాల కార్యక్రమానికి గ్రామ పెద్దలను, ప్రజా ప్రతినిధులను, దాతలను, తల్లిదండ్రులను ఆహ్వానించాలని డీఈఓ పేర్కొన్నారు. పాఠశాలను మామిడి తోరణాలతో, పూలతో అలంకరించాలని, జాతీయ పతాకావిష్కరణ చేసి రాష్ట్ర ప్రగతిని నివేదించాలని తెలిపారు. మన ఊరు మన బడి మరియు గ్రంథాలయాలు, డిజిటల్ బోర్డులను ప్రారంభించాలని, ఇదే రోజున జిల్లా కేంద్రంలో విద్యార్థుల చేత నగర కూడలి వద్ద ఫ్లాష్ ఎంఒబి నిర్వహించాలని అన్నారు. సాయంత్రం జరిగే కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారుల చేత 10 జిపిఏ సాధించిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం, ఉపన్యాస, వ్యాస రచన విజేతలకు సత్కారం ఉంటుందని వివరించారు. 10 మంది ప్రధానోపాధ్యాయులకు, 15 మంది ఉపాధ్యాయులకు సన్మానం, 5 గురు తల్లిదండ్రులకు ఉత్తమ యాజమాన్య కమిటీలకు మరియు దాతలకు సన్మానం చేయడం జరగుతుందని అన్నారు. క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జరిగే ప్రతీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దశాబ్ది వేడుకల నివేదిక మండల స్థాయిలో రూపొందించి జిల్లా విద్యాశాఖ కు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, ఎంఈఓలు శ్రీనివాసులు, సురేందర్, రాజేశ్, సాంబయ్య, దివాకర్, వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు సాంబయ్య, అర్శం రాజు, రమాదేవి, డిఎస్ఓ జయదేవ్, యాసం విక్రమ్ పాల్గొన్నారు.

# ముస్తాబైన ములుగు జిల్లా కలెక్టరేట్

**ములుగు, జూన్ 1, ప్రభాతవార్త :**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ములుగు కలెక్టరేట్ కార్యాలయం ముస్తాబైంది. రంగుల రంగుల సీరీస్ విద్యుత్ బల్బులతో కలెక్టర్ భవనం కాంతులు వెదజల్లుతుంది. అవరతరణ దినోత్సవం సందర్భంగా జరిగే ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ వేడుకలను కార్యాలయం ఆవరణలో ఉదయం 8.50 నుండి 9.30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎం.ఎస్ ప్రభాకర్ రావు హాజరవుతారని, ప్రజలు,



అధికారులు సిబ్బందితో హాజరుకావాలని ఆయన కోరారు.

# బడిబాట ఆదేశాలు ఉపసంహరించుకోవాలి

**-రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కన్నాయిగూడెం మండలం అధ్యక్షులు సుమలత దేవీ**

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక పరమైన బిల్లులను చెల్లించకుండా దీర్ఘకాలికంగా తీవ్ర జాప్యం చేస్తూ, పెండింగ్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఎస్టీయూ కన్నాయిగూడెం మండలం అధ్యక్షులు సుమలతా దేవీ అన్నారు. బంగారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరాసరిన ఒక్కో ఉపాధ్యాయుడికి లక్ష రూపాయలకు పైగా వివిధ పెండింగ్ బకాయిల రూపంలో బాకీ పడి ఉన్నదని, ఉపాధ్యాయులకు హక్కుగా చెల్లించాల్సిన మెడికల్, పీఆర్సీ ఏరియర్స్ డీఏ, బకాయిలను, సరెండర్, జీపీఎఫ్ తదితర బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితలలో బడిబాట పేరుతో వేసవి సెలవులలో పాఠశాలు విధులకు హాజరుకావాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరికాదని అన్నారు.



విద్యా శాఖ అధికారులు ఉత్తర్వులను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల పునఃప్రారంభం తరువాత మాత్రమే బడిబాట కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. ప్రస్తుతం గ్రామగ్రామాన బొడ్రాయి ప్రతిష్ట పండుగలు జరుగుతున్నాయి. ఉపాధ్యా యులు గ్రామాలలోకి వెళ్ళే పరిస్థితులు లేవు కనుక జూన్ 12 తరువాత బడిబాట విజయ వంతం అవుతుందని ప్రకటనలో తెలిపారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ఎఈఓ కవిత



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గ్రామాల్లో డ్రాప్ ఆవుట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలియేడు మండల విద్యాధికారి కవిత అన్నారు.గురువారం మండల వనరుల కేంద్రంలో బడిబాటకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రతి పాఠశాలలో జాతీయ జెండాను ఎదురవేయాలని సూచించారు. బడిబాట కార్యక్రమానికి షెడ్యూల్ అనుసరించి జూన్ 3 నుండి 9 వరకు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని ఇంటింటికి సర్వే నిర్వహించాలని సూచించారు. ఎంపీ యూపిఎస్ శివపలిల్లి పాఠశాలలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు,ఐసిఆర్పిలు,ఎమ్మెస్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర రజక సంఘం నాయకుడి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట గోపాల రావు మాట్లాడుతూ రాష్ట్ర మొత్తంలోని రజకులకు సేవ చేసే అధ్యక్షుడిగా అవకాశం ముస్తాబాద్ మండలానికి దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని, అందరికీ సేవ చేస్తున్న శ్రీనివాస్‌కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అక్కరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్ రావుకు, మండల ప్రజలకు, రజక సంఘం నాయకులకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీమా చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన 12వ డివిజన్‌కు చెందిన మందపల్లి మల్లేష్ అనే బిఆర్ఎస్ కార్యకర్తలకు రెండు లక్షల బీమా చెక్ మంజూరు కాగా ఆయన భార్య రమకు, అదేవిధంగా 37వ డివిజన్‌కు చెందిన ఆవునూరి సాయిలుకు 1.50లక్షల రూపాయల ఎల్ఓసిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందజేశారు. బిఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా సిఎం కెసిఆర్ కాపాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, నాయకులు బొడ్డు రవీందర్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, మేకల అబ్బాస్, దొమ్మేటి వాసు, దాసరి శ్రీనివాస్, అతరోద్దిన్ తదితరులున్నారు.

# నియోజకవర్గాల వారిగా ఇక సింగరేణి డివిజన్లు ?

- దశాబ్ధి ఉత్సవాలలో ప్రవేశ పెడుతున్న వైనం
- రాజకీయంగా అనుసంధానం చేయాలని ఆదేశం
- సింగరేణిలో రాజకీయ ఆదేశాలు అమలులోకి వస్తున్న తీరు
- రాజకీయ జోక్యం పెరగడం కాదు - ఆదేశాలు జారీ చేస్తున్నారు
- అధికార పార్టీకి జేబు సంస్థగా మారిన సింగరేణి సంస్థ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న సింగరేణి కాలరీస్ సంస్థలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 2వ తేదీ శుక్రవారం నుంచి జరిగే దశాబ్ధి ఉత్సవాలు సింగరేణి ఏరియాలు, డివిజన్ల పరిధిలో గాకుండా అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో నిర్వహించాలని కొత్తగా ఆదేశాలు జారీ అయ్యాయి. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు జరుగుతున్న కార్యక్రమాలు, డివిజన్లు లేదా ఏరియాల వారిగా నిర్వహించారు. అయితే ఈ దశాబ్ధి ఉత్సవాలు మాత్రం నియోజక వర్గాల పరిధిలో ఈ ఉత్సవాలు నిర్వహించాలని అధికారులకు కొత్త నిబంధనలు ఏర్పాటు చేశారు. రామగుండం ప్రాంతంలో ప్రస్తుతం మూడు డివిజన్లతోపాటు అడ్రియాల ప్రాజెక్ట్ వేరువేరుగా జిఎంలను నియమించి బొగ్గు గనులను నిర్వహిస్తున్నారు. ఇక ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3 ఇలా మూడు డివిజన్లతో చాలా కాలంగా నిర్వహించాలని ఉన్నతాధి కారులు ఆదేశించారు. ఇదంతా పూర్తిగా రాజకీయంగా ఉద్దేశించి నూతనంగా ఈ విధానం రూపొందించినట్లు తెలుస్తోంది. అంటే ఇక్కడి సింగరేణి బొగ్గు గనులు రామగుండం, మంథని రెండు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఉంటాయి. అయితే ఇందులో ఆర్జీ 1, 2 డివిజన్లలోని బొగ్గు గనులను కలిపి ఆర్జీ 1, 2 రెండు డివిజన్లకు కలిపి గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియం గ్రౌండ్‌లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని ఇక్కడి అధికారులు తెలిపారు. గోదావరిఖణి ప్రాంతంలోని బొగ్గు గనుల కార్మికులు అందరూ గోదావరిఖని స్టేడియం గ్రౌండ్‌లోనే పాల్గొనాలని అధికారులు తెలిపారు. అంటే ఇది పూర్తిగా రాజకీయంగా అసెంబ్లీ నియోజక వర్గం ఎమ్మెల్యే అధ్యక్షతన ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇదంతా సింగరేణిలో కొనసాగుతుంది. ఈ సారి మాత్రం కేవలం నియోజక వర్గాలతో కలిపి కార్యక్రమాలు కొత్త సాంప్రదాయం. బొగ్గు గనుల నిర్వహణ సౌలభ్యం కోసం డివిజన్‌లు ఏర్పాటు చేశారు. కానీ ఇక నుంచి రామగుండం నియోజక వర్గం పరిధిలో సింగరేణి డివిజన్‌లు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితులు వస్తాయని కార్మిక వర్గం భావిస్తున్నారు. ఒక డివిజన్ స్థాయిలో ఇప్పటి వరకు కార్యక్రమాలు జరిగాయి. ఇక నుంచి రాజకీయ ప్రమేయం లేదా జోక్యంతో నియోజక వర్గం స్థాయిలో నిర్వహిస్తారు. అంటే కార్మికుల పేరుతో జరిగే ఈ ఉత్సవాలు కార్మికుల అభిప్రాయం ప్రకారం జరగడం లేదు. రానున్న కాలంలో మరిన్ని మార్పులు చేర్పులు జరిగి పూర్తిగా రాజకీయ ప్రభావం, ప్రాబల్యంలో ఏవైనా జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. సింగరేణి సంస్థ ఒక ప్రభుత్వ రంగ పరిశ్రమ పరిశ్రమ. ఈ సంస్థకు ఒక స్వయం ప్రతిపత్తి (అటానసమ్)గా కొన్ని ప్రత్యేక హక్కులు, విధులు ఉంటాయి. ఈసంస్థ పూర్తిగా పరిశ్రమ, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇదంతా రాజకీయ స్వలాభం కోసం ఉపయోగిస్తున్నారని పలు కార్మిక సంఘాలు, సీనియర్ కార్మిక వర్గం భావిస్తోంది.

# సింగరేణి ఆర్జీ 2లో 101శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా నుంచి మే నెలలో 101శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. ఈ మేరకు గురువారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. మే నెలలో ఆర్జీ 2 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7,76,000 టన్నులకు గాను 7,86,997 టన్నులతో 101శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 49,95,000 క్యూబిక్ మీటర్లకు గాను 51,74,705 క్యూబిక్ మీటర్లతో 104శాతం ఓబి వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే నేడు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 5వ తేదీన నిర్వహించే దశాబ్ధి వేడుకలను జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ఏరియా రక్షనాధికారి బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఇఇ సివిల్ రాంరెడ్డి, ఓసిపి 3 సర్వే అధికారి చంద్రమౌళి, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

# నియంతృత్వ పోకడలకు పోతున్న బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదు

- ప్రతాప రామకృష్ణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



నియంతృత్వ పోడకలకు పోతున్న బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో బిజెపి పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అగ్రహారం శేఖర్‌లు ఆవిష్కరించి, జై బిజెపి నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలోని చావడి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణను పాలిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పోకడలను అనుసరిస్తూ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోలో ్పయిందని అన్నారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. యువత వివిధ పార్టీల నాయకులు చెప్తున్న మాటలకు డైవర్ట్ కావద్దని, దేశ భక్తిని చాటే నాయకులకే బిజెపిలో ప్రాధాన్యం ఉంటుందని, వెంకట్రావ్‌పల్లెలో అధికారికంగా కాషాయం జెండా ఎగురవేస్తామని అన్నారు. దశాబ్ధి ఉత్సవాలు జరుపడం కాదు మోడీ ప్రభుత్వాన్ని దేశంలో అధికారంలోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో రమేష్, పర్శ రాములు, బాల్ రెడ్డి, పద్మ రెడ్డి, కిషన్, మహేందర్, ఎలుకపల్లి రాజు, అరుణ్ కుమార్, ఎం.వెంకటేష్, శ్రీకాంత్, భాను చందర్, ఎన్.వెంకటేష్, భాస్కర్ రెడ్డి, సతీష్, నాయకులు, గ్రామ ప్రజలున్నారు.

# ఎమ్మెల్యేకు పిఓడబ్ల్యూ, సిపిఐఎంఎల్ ప్రజా పంథా నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా అందించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, జిల్లా నాయకురాలు మార్త రాధ, సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్‌లు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారికి కార్డులు మంజూరు చేయాలని, రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ



చేయాలని, కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌ను సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరికి కేంద్రం 5కేజీలు, రాష్ట్రం 5 కేజీల సన్న బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ షాపుల ద్వారా మంచి నూనె, కంది పప్పు, చింత పండు, గోధుమలు, పల్లీలు, ఉప్పు, కారం, పసుపు, చక్కెర, టీ పొడి ఉచితంగా అందించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, వంట గ్యాస్‌ను సగం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు.




# మిల్లర్లతో కుమ్మకైన ప్రభుత్వం

- టిడిపి ఇంఛార్జీ శ్రీనివాస్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం రైస్‌మిల్లర్లతో కుమ్మకై రైతులను నిండా ముంచుతుందని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దపల్లి పార్లమెంటరి పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య ఆరోపించారు. ధాన్యం తూకం విషయంలో జరుగుతున్న మోసాలకు లారీల కొరతలో జాప్యానికి నిరసిస్తూ మంథని నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మార్కెట్ యార్డుల్లో ధాన్యం కుప్పలుపేరుక పోతున్నాయని వారు పేర్కొన్నారు. ఒక పక్క వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత ్వం నిర్లక్ష్యం మూలంగా రైతులు నట్టేట మునిగే ప్రమాదం ఏర్పడిందన్నారు. జూన్ 2నుండి 22వరకు జరిగే తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరుతోటిఆర్ఎస్ పార్టీ చేస్తున్న హంగామా రైతుల విషయంలో ఎందుకు చేయటం లేదన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పాలిటెక్నిక్ స్టేట్ ర్యాంకర్‌ను అభినందించిన భూంరెడ్డి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్ర భుత్వం నిర్వ హించిన పాలిట ెక్నిక్ ప్రవేశ పరీక్షలో రాష్ట ్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన మంథని నియోజకవర్గం కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన చీర్ల ఆకాశ్‌ను సింగరేణి రిటైర్డు ఆఫీసర్ సంఘం నాయకుడు కొమ్మిడి భూంరెడ్డి గురువారం అభినందించారు. మారుమూల ప్రాంతానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన ఆకాశ్ రాష్ట్రస్తాయిలోర్యాంకు సాధించటం అభినందనీమన్నారు. భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి చేరుకుని పుట్టిన ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆయన అకాంక్షించారు. అదేవిధంగా ఉన్నత చదువుల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలో ఆకాశ్‌కు తగు సూచనలు చేశారు. ఆయన వెంట బండం వసంతరెడ్డి, రాంరెడ్డి, ఉడుముల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేర కుల సంఘ భవనానికి భూమి పూజ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణ మేరకుల సంఘ భవానికి తమ్మచెరువుకట్ట వీధిలో గురవారం మేరకుల సంఘం నాయకులు భూమి పూజ నిర్వహిం చారు. వేదపండితుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ ్యవచనం, నవగ్రహాలపూజ, భూమిపూజ కార్యక్రమాన్ని వేదోక్తంగా నిర్వహించారు. పెండ్యాల తిరుమలయ్య మల్లీశ్వరి, గూడూరి రాజేందర్ సూరమ్మ, రాపర్తి సంతోష్ లక్ష్మి, మంతెన శంకరయ్య తార, మాడిశెట్టి సంతోష్ విజయలక్ష్మి దంపతులు పూజాకార్యక్రమంలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు. మేర కులస్తుల ఐక్యత కోసం ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం కోసం మేరుకల ఆత్మగౌరవం కోసం ఈ నిర్మాణాన్ని చేపట్టుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వికె రవితో పాటు మేర కులస్థులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దేశంలోనే శాంతిభద్రతలలో ఆదర్శంగా నిలిచి ముందుకు అడుగులు వేస్తున్న తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రతి పౌరుడు తెలంగాణ బిడ్డగా భాగస్వామిగా పాల్గొనాలని హుజురాబాద్ ఎసిపి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హుజురాబాద్, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను గ్రామాగ్రామాన కన్నుల పండుగగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నదని అందులో భాగంగానే పోలీస్ శాఖ ఈ నెల 2వ తేది మొదలుకుని 22వ తేది వరకు ఈ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఎసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ నెల 4వ తేదిన సురక్ష దినోత్సవానికి పురస్కరించుకుని కరీంనగర్ జిల్లాలో పోలీస్ శాఖ ఉన్నతంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నదని అందులో భాగంగానే హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హోంగార్డు మొదలుకుని సబ్ ఇన్‌స్పెక్టర్ వరకు తమ వృత్తి నిబద్ధతతను.. సామాజికి బాధ్యతగా గుర్తేరిగి శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేసి, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంస పత్రాలు ఇవ్వనున్నట్లు ఎసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. 12వ తేదిన 2కె రన్ కార్యక్రమాన్ని జమ్మికుంట, హుజురాబాద్‌లలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రతి పౌరుడు ఈ ఉత్సవంలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల గోడ పత్రికను ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐలు ఎ రమేష్, బి రమేష్, జె సురేష్, పలువురు ఎస్సైల చేతుల మీదుగా విడుదల చేసారు.



# పెగడపల్లిలో భవన నిర్మాణ కార్మికులకు వైద్య శిబిరం



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల కోసం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షల శిబిరము ప్రారంభించారు. తద్వారా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని కావున నిర్మాణ కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలన్నారు. లేబర్ కార్డు ద్వారా ఇన్సూరెన్స్ 6 లక్షలు, పెళ్లి కానుక ప్రసూతి కి 30 వేల రూపాయలు వెల్ఫేర్ బోర్డు ద్వారా వస్తాయన్నారు. లేబర్ కార్డు ఉన్న నిర్మాణ కార్మికులందరూ ఈ హెల్త్ క్యాంపు ద్వారా తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇందులో 50 రకాల పరీక్షలు నిర్వహిస్తారని అలాగే నిర్మాణ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనుముల మధుకర్, పెగడపల్లి గ్రామ అధ్యక్షుడు అయితరాములు, నాంసానిపల్లి గ్రామ అధ్యక్షుడు మల్యాల రాజయ్య, కొలనూరు గ్రామ అధ్యక్షులు దున్నపోతుల సంతోష్, మడిపల్లి గ్రామ అధ్యక్షుడు దూడం నరసయ్య, పొట్కపల్లి గ్రామ అధ్యక్షుడు శంకర్, జిల్లా నాయకులు కాసర్ల రాజయ్య, బురక తిరుపతి, మండల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భార్యపై హత్యాయత్నం..

### - భర్త అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**వేములవాడ, ప్రభాతవార్త :**

భార్యను చంపేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సిఐ వెంకటేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామానఇకి చెందిన మ్యాకల నర్సయ్య అనే వ్యక్తి కొంతకాలంగా తాగుడుకు బానిసై తన భార్య లక్ష్మిని వేధిస్తుండేవాడు. తాగవదనదని చెప్పినందుకు తనను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో గురువారం వేకువ జామున నర్సయనయ తన భార్యను కర్రతో కొట్టి నోట్లో బలవంతంగా పురుగుల మందు పోసి చంపడానికి ప్రయత్నం చేయగా ఆమె గట్టిగా అరవడంతో అక్కడి నుండి పారిపోయాడు. బాధితురాలికి వరుసకు అల్లుడు అయిన రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.



## టియుడబ్ల్యూజెయు 143 జాతీయ కౌన్సెల్ మెంబర్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం టియుడబ్ల్యూజెయు 143 జాతీయ కౌన్సెలర్ మెంబర్ అంకం ప్రకాష్ జన్మదిన వేడుకలు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఆయన జరుపుకోవాలని, అలాగే జాతీయ స్థాయిలో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పులిపాక రామక్రిష్ణ, కొండ లింగమూర్తి యాదవ్, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్, బెజ్జంకి నరేష్, కలవీన రాజేందర్, వీరమల్ల విద్యా సాగర్ రావు, కొమిరిశెట్టి శ్రీనివాస్, కొలిపాక కృష్ణ, పూరెల్ల శ్రావణ్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తదితరులున్నారు.

## రైతుల సౌలభ్యం కోసమే రైతు వేదికల ఏర్పాటు

### - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**రామడుగు ప్రభాతవార్త:**

రైతుల సౌలభ్యం కోసమే తెలంగాణ ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించిందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెలిచాల, ధర్మారం, రామడుగు క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలను మండల కేంద్రంలోని 20 లక్షలతో నిర్మించిన పల్లె దావఖానను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఒకే దగ్గర కూర్చోని పంట విధివిదానాలపై చర్చించేందుకు రైతు వేదికలు పనిచేస్తాయని అన్నారు. రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటూ అయోమయానికి గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏకరాన 40 వేలు ఉన్న భూమి ధర కెసిఆర్ ప్రభుత్వంలో 40 లక్షలు అయ్యిందని దేశంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి కాని రైతులను పట్టించుకునే పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణరెడ్డి, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మి, ఎంపిపి కలిగేటి కవిత, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మర్కొండ కిష్టారెడ్డి, నాయకులు పంజాల జగన్‌మోహన్ గౌడ్, జూపాక కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్‌ఎంపి వైద్యుడు మృతి

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జక్కుల రామస్వామి (45) ఆర్‌ఎంపి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కొత్తపల్లి గ్రామానికి చెందిన రామస్వామి గత 20 సంవత్సరాల నుంచి ఆర్‌ఎంపి డాక్టర్‌గా ప్రతీ ఒక్కరికి సుపరిచితుడు. కొత్తపల్లి గ్రామస్థుడు అయినప్పటికీ పెద్దపల్లిలో నివాసముంటున్నాడు. ప్రతి రోజూ పెద్దపల్లి నుంచి కొత్తపల్లికి వచ్చి అందరికీ వైద్య సేవలు అందిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం తన పని ముగించుకొని కొత్తపల్లి గ్రామం నుంచి పెద్దపల్లికి వెళ్లే క్రమంలో రాజీవ్ రహదారి బంధంపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆటోను ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపు తప్పి రోడ్డుపై పడటంతో వెనుకాల వచ్చిన లారీ తలపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో జక్కుల రామస్వామి అక్కడిక్కడే మృతి చెందాడు. రామస్వామి మృతి పట్ల కుటుంబంలో విషాదం నెలకొంది. అయితే గ్రామంలో పోచమ్మ కొలుపు ఉన్న కారణంగా గ్రామ కట్టుబాటు ప్రకారం ఎవరూ కూడా రామస్వామి ఇంటికి వెళ్లలేకపోయారు. అందరికీ సేవలు చేస్తూ సుపరిచితుడైనప్పటికీ విధి రాత వల్ల గ్రామస్తుల చివరి చూపునకు నోచుకోలేకపోయాడు. మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. గత నెల రోజుల క్రితమే రామస్వామి ఇంట్లో కూతురు వివాహం జరిగింది.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల స్వామి వివేక్ పటేల్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి నూతనంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జడల సురేందర్‌కు మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు జెఎస్టీయు స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, అభిందనలు తెలిపారు.

# సర్కార్‌కు.. కంటిలో నలుసుగా మారుతున్న కౌలు రైతుల పోరాటాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

దేశానికి రైతేరాజు.. రైతులేనిదే రాజ్యం లేదు. జై కిసాన్ అన్న నినాదంతో స్వాతంత్ర్యం వచ్చిన 75ఏళ్లుగా రైతులకు పాలక ప్రభుత్వాలు చేయుతనిచ్చింది. అంతంత మాత్రమే మన తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో కౌలు రైతుల సమస్యలు రోజు రోజుకు జటిలమవుతుండడంతో కౌలు రైతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రతియేటా వందలాది మంది రైతులు పంటనష్టాలు జరిగి అప్పులపాలై పురుగుల మందును పెరుగన్నంగా స్వీకరించి ప్రాణాలు తీసుకుంటున్నవారిలో 90శాతం కౌలురైతులే కావడం గమనార్హం.

కౌలురైతులు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 40శాతానికి పైగా ఉండడం అతి వృష్టి, ఆనావృష్టిల వల్ల ఆర్థికంగా చిన్నబిన్నమై కూలీలుగా మారిపోతున్నారు. ప్రభుత్వ పరంగా కౌలురైతులను ప్రభుత్వం గుర్తించకపోవడం, వారికి విత్తనాలు, ఎరువులు, సబ్సిడి రూపకంగా ఇవ్వకపోగా, కౌలురైతులకు రైతుభీమా, రైతుబంధు, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంలో కనీస హక్కులు కల్పించకపోవడంతో ఈ సారి తెలంగాణ సర్కార్‌పై కౌలురైతులు కన్నెర్ర చేస్తూ ప్రభుత్వం కంటిలో నలుసుగా మారనున్నారు. గత కొంతకాలంగా కరీంనగర్ జిల్లా పరిధిలోని 13శాసనసభ నియోజకవర్గాల పరిధిలో రైతు స్వరాజ్య వేదిక, మానవహక్కుల వేదికల సహాకారంతో కౌలు రైతుల సమస్యలపై రైతులను సంఘటితం చేస్తూ పోరాటాలు చేస్తున్నారు. కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌కు ముందు రాష్ట్ర ప్రభుత్వం నుండి కౌలు రైతులకు పంటల సాగుకోసం వడ్డీలేని ఋణాలు అందజేయాలని, సన్న, చిన్న కారు రైతు కూలీలను ప్రభుత్వం కన్నెత్తి చూడాలని



డిమాండ్ చేస్తున్నారు. కౌలు రైతుల డిమాండ్ల సాధనకై రెండు రోజుల క్రితం హుజురాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్, శంకరపట్నం మండలాలకు చెందిన కౌలు రైతులను జమ్మికుంటలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి రైతులకు బాసటగా రైతు స్వరాజ్య వేదిక, మానవహక్కుల వేదికలు బాసటగా నిలిచాయి. ఈ సమావేశంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ బి కొండాల్, రాష్ట్ర మానవహక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్యలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. వందలాది గ్రామాల నుండి ఆశేశంగా తరలివచ్చిన రైతులు వారి ఆర్థిక స్థితిగతులను కన్నీరు మున్నీరుగా విలపిస్తూ సభకు విన్నవించారు. కౌలు రైతు సంఘం నాయకులు ముదిగంటి సాగం రెడ్డి, ఈ రాజయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రైతుభీమా, పెట్టుబడులకోసం బ్యాంకులోన్‌లు, వ్యవసాయ పనిముట్ల సబ్సిడిలు, కౌలురైతులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేసారు. పండించిన పంటలన్నింటికి కనీస మద్దతు ధరలు అమలు చేయాలని వ్యవసాయం గిట్టుబాటు అయితేనే ముందుకు అడుగులు వేయగలమని, లేనిపక్షంలో ఈ రాష్ట్రం నుండి వలసలే.. ఇతర ప్రాంతాలకు శరణమని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం కౌలుదారులను కౌలు రైతులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేసారు. పక్క రాష్ట్రాలలో కౌలు రైతులకు అక్కడి ప్రభుత్వాలు రైతులుగా గుర్తించి సహకారాలు అందిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కౌలురైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఖరీఫ్, రబీ సీజన్‌లలో సకాలంలో వరిధాన్యం, మక్కజొన్న కొనుగోలు చేయకపోవడంతో కౌలు రైతులు అప్పులవాళ్లు ఇచ్చిన బాకీలు సమయానికి కట్టలేక అగ్గువ సగ్గువకు అమ్ముకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణలో కౌలురైతులపై ప్రభుత్వం సానుకూల వైఖరి అవలంబించి కౌలు రైతులను ఆదుకోకపోతే 40శాతం ఉన్న కౌలు రైతు కుటుంబాలు రేపు రానున్న సాదారణ ఎన్నికలలో ప్రభుత్వం కంటిలో నలుసుగా మారి, కౌలు రైతుల గోడును పట్టించుకోని, కౌలు రైతులకు అండగా, బాసటగా నిలిచే ప్రజాస్వామ్య పార్టీలో మందుకు సాగుతామని కౌలు రైతులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ వైఖరి కోసం ఎదురుచూపులు చూస్తున్నామని కొద్ది రోజుల్లో హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద రాష్ట్ర స్థాయిలో కౌలు రైతుల గర్జన నిర్వహిస్తామని రైతు సంఘం నేతలు హెచ్చరించారు. కౌలు రైతుల పట్ల రాష్ట్ర సర్కార్ సానుకూలంగా స్పందించకపోతే రేపు రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతుల కుటుంబాలు అధికార పార్టీకి కొరకరాని కొయ్యగా మారే ప్రమాదం పొంచి ఉంది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక కన్వీనర్ ముక్క అయిలయ్య, జిల్లా కార్యదర్శి గోసిక మధు, తెలంగాణ హామాలీ సంఘం నాయకులు గుంటి సామ్రాజ్యం, బిఎస్పి నేత మారపెల్లి మొగిలి, తెలంగాణ ప్రజాఫ్రంట్ నేత అంజి, దళిత లిబారేషన్ ఫ్రంట్ మార్వడి సుదర్శన్‌లతో పాటు పలువురు నేతలు హాజరైయ్యారు.

# కన్నుల పండుగగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- అభివృద్ధిని వివరిస్తూ రామగుండం దశాబ్ధి ప్రగతి యాత్ర
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో కన్నుల పండుగగా తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తామని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్ధ కాలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని, కెసిఆర్ పాలనలో రామగుండం నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ రామగుండం దశాబ్ధి ప్రగతి యాత్రను 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రామగుండం నియోజక వర్గంలో ఆయా డివిజన్లలో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. సిఎం కెసిఆర్ తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. రామగుండం నియోజక వర్గంలో 21 రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా బిఆర్ఎస్ ఎ ా రీ ట ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉంటూ దశాబ్ధి ఉత్సవాలను నడిపించాలని కోరారు. రామగుండం నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రగతి ఇంటికి వివరించనున్నామని తెలిపారు. దశాబ్ధి ఉత్సవాల సంద ర్భంగా సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలు, రైతులు, కార్మికులు పొందిన సంక్షేమ ఫలాలను 21 రోజుల పాటు గ్రామ, గ్రామాన, వాడవాడలా పర్యవిస్తూ వివరిస్తామని అన్నారు. నేడు శుక్రవారం రోజున ఓసిపి ఫైవ్ నుంచి ఉదయం 6గంటలకు అమ్మవారి సన్నిధిలో పూజలు చేసుకొని, దశాబ్ధి ఉత్సవాలను ప్రారంభించుకొని గోదావరిఖని మెయిన్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు నివాళి అర్పించడం జరుగుతుందని, అనంతరం పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ జెండాను ఆవిష్కరించి, ప్రజల్లో తిరుగుతూ దశాబ్ధి ఉత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ దాతు శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, వేణు గోపాల్, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ అధికార ప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, పట్టణ అధ్యక్షులు, నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, పర్లపల్లి రవి, తానిపర్తి గోపాల్ రావు, జెవి రాజు, నారాయణదాసు మారుతి, జాహిద్ పాషా, కలువల సంజీవ్, అచ్చ వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, పిల్లి రమేష్, సిరాజోద్దిన్, హమీద్, సత్తార్ ఖాన్, పీచర శ్రీనివాస్, గుంపుల ఓదెలు తదితరులున్నారు.

# నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

గంగాధర ప్రభాతవార్త:

నిరుపేద కుటుంబాలకు బాసటగా ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పాటునిస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన ఎన్.మదుసుదన్ రెడ్డి అనారోగ్యంతో బాదపడుతూ వైద్యానికి డబ్బులు లేక పోవడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా ఒక లక్ష రూపాయల ఎల్ఒసిని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఊక్కపోత తట్టుకోలేక.. జనం ఉక్కిరిబిక్కిరి

## చల్లదనానికి శీతల పానీయాలను పెద్దలు.. కుంటలో ఈత కొడుతున్న పిల్లలు



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

వేసవి తాపానికి.. వేడి గాలులకు బానుడి ప్రతాపానికి గురువారం ఉష్ణోగ్రతలు పెరగడంతో కరీంనగర్ జిల్లాతో పాటు హుజురాబాద్ డివిజన్‌లో ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అసలే రోహిణి కార్తి 42డిగ్రీల ఉష్ణోగ్రతలు కావడంతో పనుల మీద బయటకు వెళ్లిన ప్రజలు బానుడి ప్రతాపం తట్టుకోలేకపోయారు. చాలా ఏళ్ల తర్వాత గోలి సొడాలు పలు రకాల రుచులతో మార్కెట్‌లోకి రావడంతో చల్లటి సొడాలను జనం ఎగబడితాగారు. మరోపక్క గ్రామాలలో ఉక్కపోత తట్టుకోలేక బడి సెలవుల్లో ఇండ్ల ఆటలాడుతున్న పిల్లలు తక్కువ లోతు ఉన్న కుంటల్లో గంటల తరబడి నీళ్లలో ఈతలు కొట్టారు. బానుడి ప్రతాపానికి ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రజలు అవసరాల నిమిత్తం అత్యవసరం అనుకుంటే తప్ప ఇండ్ల నుండి బయటకు రాలేదు. ఆర్టిసీ బస్సులు, ప్రైవేట్ వాహానాలు, సగం సీట్లతో ఖాళీగా కనిపించాయి. ఆటోలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. ఇదిగో వర్షాలు.. అదిగో ఋతుపవనాలు అంటూ వారం రోజులుగా ఊదారగొట్టిన వాతవారణ శాఖ అధికారులు గురువారం సావుకబురు చల్లగా చెప్పినట్లు అండమాన్ నికోబార్ దీవులకు అల్పపీడనం ప్రబావం వల్ల ఇప్పుడే వర్షాలు రాకుండా జూన్ రెండోవ వారంలో రావచ్చని తెలిపారు.

గత నెల రోజులుగా హుజురాబాద్ ప్రాంతంలోని రైతులు ట్రాక్టర్లతో నేలను దున్నుకుని చినుకు పడితే పత్తిగింజలు నేలలో పెట్టడానికి వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. మరోపక్క అక్కడక్కడ ఇంకా వరిధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. ఈ మండుతున్న ఎండలకు తోడుగా పెళ్లిళ్లు, గృహాప్రవేశాలు, శుభాకార్యాలు ఉండడంతో జనం ప్రైవేట్ ఎసి వాహానాలను ఆశ్రయిస్తున్నారు. ఈ తీవ్రత మరో 10రోజులు ఉంటుందని అనుభవజ్ఞులు వాపోతున్నారు. ఉక్కపోతతో ఇంట్లో ఉన్న బయటకు వెళ్లిన చమటలతో బట్టలు ముద్దవుతున్నాయని, వరణదేవుడు కరునిస్తే తప్ప ఈ సమస్య నుండి బయట పడలేము.

# ఎమ్మెల్యేకు పిఓడబ్ల్యూ, సిపిఐఎంఎల్ ప్రజా పంథా నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా అందించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, జిల్లా నాయకురాలు మార్త రాధ, సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్‌లు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారికి కార్డులు మంజూరు చేయాలని, రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌ను సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరికి కేంద్రం 5కేజీలు, రాష్ట్రం 5 కేజీల సన్న బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ షాపుల ద్వారా మంచి నూనె, కంది పప్పు, చింత పండు, గోధుమలు, పల్లీలు, ఉప్పు, కారం, పసుపు, చక్కెర, టీ పొడి ఉచితంగా అందించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, వంట గ్యాస్‌ను సగం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని గంధమల్ల గ్రామపరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన మర్కుకు నరసయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రాల ప్రశాంత్, మాజీ అధ్యక్షుడు చిగోటి కిషన్, కార్యదర్శి మోరవర్ధేశం, శీను, ధనుంజయ, యాదగిరి, అశోక్, నవీన్, రాములు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన సీనియర్ గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య కుమారుడు ఆకుల నరహరి వివాహానికి బీజేపీ జాతీయ నాయకులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, బీజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారయణ గౌడ్, జిల్లా సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దత్తత గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

తుర్కపల్లి ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మూడవ తేదీన రైతు దినోత్సవ కార్యక్రమాలను రైతు వేదిక నందు నిర్వహిస్తున్నట్లు ఆ రైతు వేదికను పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపిఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో జెట్టవేన మల్లేష్ యాదవ్ అనారోగ్యంతో భాధపడుతూ ఇటీవలె స్వర్గస్తులయ్యారు. ఈ సంధర్భంగా వారి కుటుంబాన్ని బీజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. మల్లేష్ యాదవ్ మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తొట్ల రాజు, ఊదరి కొమురయ్య, రాజ్ కుమార్, రేణికుంట్ల విజయ్, కుమ్మరి నరేష్ పాల్గొన్నారు.

## హైదరాబాదులో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- రాజన్నను దర్శించుకున్న బ్రాహ్మణ సేవా సమితి**

**రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ శర్మ**

వేములవాడ, ప్రభాతవార్త :

హైదరాబాదులో బ్రాహ్మణ భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సంకెపల్లి సుధాకర్ శర్మ అన్నారు. గురువారం ఆయన కుటుంబ సమేతంగా వేములవాడ రాజ రాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ గెస్ట్ హౌస్‌లో వేములవాడ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణుల కోసం బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయడం అదేవిధంగా అనువంశిక అర్చకుల



సమస్యల పరిష్కారం వేద పండితుల గౌరవ వేతనాన్ని పెంచుతామనడం, వేద బ్రాహ్మణుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేసీఆర్ ప్రకటించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మామిడిపల్లి కృష్ణమూర్తి, దేవరాజ మహేందర్, నరహరి, కోటేశ్వర శర్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా మహిళా సీనియర్ సిటిజన్స్ ఆర్థిక సాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో ఇటీవల ఆటో బోల్తాపడి తీవ్ర గాయాలపాలైన వేల్పుల ఓదవ్వ అనే మహిళకు మదర్ థెరిస్సా సీనియర్ సిటిజన్ సభ్యులు గురువారం వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేసి మానవత్వం చాటారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళకు సాయం అందించిన మదర్ థెరిస్సా సీనియర్ సిటిజన్స్‌ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా మహిళా సీనియర్ సిటిజన్ అధ్యక్షురాలు కొగిలంచ సరస్వతి, సుదిరెడ్డి ప్రేమల, మానస, కోగిలంచ గీత, నర్సవ్వ, జోగు మల్లవ్వ, కనకవ్వ, మొగిలి బాలవ్వ, ఏనుగుల మల్లవ్వ, లచ్చవ్వ, ముద్రవేణి భారతవ్వ, జక్కుల లక్ష్మి, బీరెడ్డి కళావతి, నేరెళ్ల కనుకవ్వలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్య గురువారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి కాలంలో ఉపాధిహామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు సర్పంచ్ దుమ్ము అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమ, పంచాయతీ కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి కార్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ప్రతియేటా ఆనవాయితీగా వస్తున్న బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించడం జరిగిందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పీసరి కిషన్, కోశాధికారి దరిపెల్లి మధు, సభ్యులు ఆకుల గంగాధర్, లింగ కాశి, నోముల నాగరాజు, గడ్డం రాజు, ఎర్రం వెంకటేష్, కసరవేని హరీష్, నేరెళ్ల శేఖర్, నారవేని కిషోర్, పల్లి హన్మంతు, బోయ నర్సారెడ్డి, ఆర్మూర్ నవీన్, ఇట్టవేని సతీష్, లక్కాకుల సురేష్, రహమాన్, గంటే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మహిళా ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకొని వారికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ మహిళా ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షురాలు పోతుజ్యోతి రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రూపురెడ్డి సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయమని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ మహిళా ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు గడుస్తున్న తెలంగాణ మహిళా ఉద్యమకారులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని చిన్న చూపు చూస్తున్నారని, నేటి వరకు ఉద్యమకారుల ఊసెత్తకుండా ప్రభుత్వం ఉన్నందుకు చింతిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూంలు, దళిత బంధు, బిసి రుణాలు తదితర వాటిల్లో ఇరవై శాతం వాటా కేటాయించాలని, నామినేటేడ్ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ముస్కె ఈశ్వరమ్మ, వనజాదేవి, లలిత తదితరులున్నారు.

## క్వారీలో ఏర్పాటు చేయడంతో అనేక ఇబ్బందులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓసిపి 3 ప్రాజెక్టులో డంపర్ పార్కింగ్ యార్డ్‌ను క్వారీలో ఏర్పాటు చేయడం మూలంగా ఆపరేటర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేటర్ల ఇబ్బందులను దృష్టిలో పార్కింగ్ యార్డ్‌ను క్వారీపైన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులు డ్రాగ్‌లైన్ సెక్షన్ వద్ద మస్టర్ పడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. సింగరేణిలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ నెల 4న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కోసం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు గోదావరిఖనిలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎస్‌కె.అక్బర్ అలీ, ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, మార్కండేయ, కె.సదానందం, బొగ్గుల చన్నియ్య, లింగమూర్తి, ఎట్టం క్రిష్ణ, అల్లావుద్దీన్, మహేష్‌బాబు, అంజయ్య, సత్యనారాయణ తదితరులున్నారు.

# అధికారమే పరమావధిగా చేసే జపాలు మానుకోవాలి

## కాంగ్రెస్, బిజెపిలపై మంత్రి జగదీష్‌రెడ్డి మండిపాటు

ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్రంలో అధికారమే పరమావధిగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కొంగ జపం, బిజెపి దొంగ జపం చేస్తున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్, బిజెపిలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వారు చేసే జపాలను మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి నాయకులు వ్యవహరించే ధోరణిని ఆయన దుయ్యబట్టారు. అధికారం కోసం జరిగే పరుగు పందెంలో బిఆర్ఎస్‌తో పోటీ పడేందుకు దశాబ్ది ఉత్సవాలను బిజెపి, కాంగ్రెస్ రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపిన బిజెపికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఏడు దశాబ్దాలుగా తెలంగాణను అంధకారంలోకి నెట్టిన కాంగ్రెస్ దశాబ్ది ఉత్సవాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.



తెలంగాణ విషయంలో రాజీనామా అంటే తోక ముడిచిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నేడు తెలంగాణ ఉత్సవాల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులంతా ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వైభవంగా ద్వజరోహనం విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

పెన్‌పహాడ్, జూన్ 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో గత మూఉ రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దుర్గా మహేశ్వర నూతన ఆలయ ద్వజస్తంబం, విగ్రహాల పత్రిష్ట మహోత్సవాల సందర్భంగా గురువారం మూడవ రోజు ద్వజారోహనం, విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో భక్తులు బందువుమిత్రుల రాకతో ఆలయం పోటెత్తింది. శ్రీరామ స్మరణతో వందలాది భక్తుల మద్య శ్రీమాన్ బొర్రా వాసుదేవ చార్యులు, బ్రహ్మశ్రీ సత్యనారాయణ శర్మ, బ్రహ్మశ్రీ చంద్రయ్య శర్మ, ఇరువంటి రామయ్యశర్మ, హరిప్రసాద్‌శర్మ, నరేందర్‌శర్మ, బృందం చేత వేద మంత్రాల నడుమ విగ్రహాల ప్రతిష్ట రావించారు. అనంతరం శాస్త్రోక్తంగా విగ్రహాలకు పట్టు వస్త్రాలు అలంకరింపజేశారు. దీంతో విచ్చేసిన భక్తులు పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవాలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎంఎల్సీ, మాజీ స్పీకర్ మధుసుదన్‌రావు వేరువేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజలకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు



ఆలయ ధర్మకర్త, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పరెడ్డి సీతారాంరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మండల కోప్షన్ సభ్యులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేసిన పత్తి వెంకటేష్

ఆలేరు, జూన్ 1, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పురస్కరించుకొని గురువారం మొదటగా ఆలేరు వర్సెస్ చొల్లేరు జట్లు తలపగా చొల్లేరు విజయం సాధించడంతో చొల్లేరు గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ టోర్నమెంట్ ఎంపికవడంతో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు వస్పరి శివకుమార్ అవార్డును అందజేశారు. రెండవ మ్యాచ్‌లో యాదగిరిగుట్ట విజయం సాధించడంతో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన చింటూకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ పూల శ్రవణ్, మహేంద్ర యువసేన అద్యక్షులు జూకంటి వెంకటేష్, దయ్యాల సంపత్, జింకల భరత్, ఎండి మహముద్, ఎండి ఫయాజ్, పల్లె మహేస్, చింటూ టోర్నమెంట్ నిర్వహిస్తు

# అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా సద్దుల చెరువు: మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ప్రకటించారు. గురువారం రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ ఎండి మనోహర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డిలతో కలిసి సద్దుల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ట్యాంకు బండ్‌లో పర్యాటకుల విహారం కోసం త్వరలో బోట్ షికారును ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే టూరిజం బోట్‌లు మినీ ట్యాంకు బండ్‌కు చేరుకున్నాయన్నారు. అంతే కాకుండా ట్యాంకు బండ్ మధ్యలో పుట్టిన రోజు, పెళ్లి రోజు వంటి శుభకార్యాల ఏర్పాటు కోసం మినీ కృయిజ్‌షిప్ ఫైబర్ జెట్‌లను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. దానికి తోడు ప్రత్యేకించి వాకర్స్ కోసం మెడిటేషన్ కేంద్రంతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారుల కోసం సృజనాత్మకతకు అద్దం పట్టే రీతిలో క్రీడా కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయికనుగుణంగా నిర్మాణాలతో పాటు విజయవాడ - హైద్రాబాద్ జాతీయ రహదారిపై ముఖద్వార నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు.

# 8 నుండి 10 వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

సూర్యాపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు మృగశిర కార్తెను పురస్కరించుకుని చేపలు, రొయ్యల ఆహార పండుగ నిర్వహించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి టి. రూపేందర్‌సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్‌లో సందర్శకులకు రుచికరమైఐన చేపల వంటకాలు, రొయ్యల బిర్యానీలు, చేపల వేపుడు, చేప పకోడాలు, పచ్చళ్లు, వడలు అదే విధంగా ఇతర వంటకాల ప్రదర్శన, విక్రయం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. చేపలు, రొయ్యల వంటకాల్లో అనుభవం ఉన్న వారు స్టాల్ ఏర్పాటు చేయాలనుకుంటే మత్స్యశాఖ కార్యాలయం నందు సంప్రదించాలని, ఇతర వివరాలకు 95028 23878 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.



# ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలి

సూర్యాపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త



జూన్ 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగే ఎంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్‌లు పిలుపునిచ్చారు. ఈ నెల 4న నర్సంపేటలో భారీ ప్రదర్శన నిర్వహించి పాత రామ్‌రాజ్ టాకీస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి ముఖ్య అతిధులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కా మ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్, ఎమ్మెల్యే కెకె రమా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4న జరగనున్న బహిరంగ సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాల మూలంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కనీస అవసరాలు తీర్చుకోలేని పేదల సంఖ్య దారుణంగా పెరిగిందని, ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని అధికారాన్ని కాపాడుకోవాలని మతోన్మాద బిజెపి, నియంతృత్వ బిఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి రాములు, మణెమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, శబరి, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

మైనార్టీ గురుకులాల్లో ఓటౌసోర్సింగ్ పద్దతిన జూనియర్ లెక్చరర్లు, ఉపాధ్యాయులుగా పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి.విజయేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకులాల్లో పనిచేయుటకు అన్ని సబ్జెక్టుల టిజిటి, పిజిటి, జెఎల్, స్టాఫ్ నర్సు కొరకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల విషయ పరిజా ్ఞనం, భోదనా నైపుణ్యం, అనుభవం, ఆంగ్ల భాషా పరిజ్ఞానం, డెమో ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సింగ్ విధానంలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసకి ్త గల అభ్యర్థులు అన్ని దృవపత్రాలతో కూడిన ధరఖాస్తులను ఏదైనా మైనార్టీ కళాశాలలో అందజేయాలన్నారు. ఈ నెల 4వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ధరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# ఆయుధాలతో (పిస్టల్) ప్రజలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్టు

**- పిస్టల్, బుల్లెట్లు,ఒక సెల్‌ఫోన్ స్వాధీనం**

**- చట్ట వ్యతిరేక,అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజానీకానికి వారి భద్రతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు**

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న అక్రమంగా పిస్టల్ (ఆటో పిస్టోల్ మేడ్ ఇన్ యుఎస్ఏ),మందుగుండు సామాగ్రి కలిగి ఉన్న ఐలాపూర్ గ్రామానికి చెందిన సందరగిరి లక్ష్మి నర్సయ్య తండ్రి లచ్చయ్య అను వ్యక్తిని అరెస్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ 31వ తారీఖున సాయంత్రం 6.30 గంటల సమయంలో అక్రమంగా పిస్టల్,మందుగుండు సామాగ్రి కలిగి ఉండి ఐలాపూర్ నుండి కోరుట్ల వైపుకి వస్తున్నాడని నమ్మదగిన సమాచారం రాగ కోరుట్ల సిఐ ప్రవీణ్‌కుమాం కోరుట్ల ఎస్సై సతీష్, సిబ్బంది సత్తయ్య, సంతోష్, కేశవ్, సాగర్, శ్రీనులతో ఐలాపూర్ గ్రామ శివారులో వెహికిల్ చెకింగ్ చేస్తుండగా బైక్‌పై వచ్చిన నిందితుడు పోలీస్ వారిని చూసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోతుండగా నిందితుడు సందరగిరి లక్ష్మినర్సయ్యను పోలీస్ వారు పట్టుకొని వెంటనే చెక్‌చేసి నిందితుడి మోటార్ సైకిల్ ట్యాంక్ కవర్లో నుండి 1 పిస్టల్(ఆటో పిస్టోల్ మేడ్ ఇన్ యుఎస్ఎ),2 మాగ్జిన్‌లు, 3 బుల్లెట్లును (కెఎఫ్ 7.65 లైవ్ రౌండ్స్),ఒక సెల్‌ఫోన్‌ను ఇద్దరు పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు వివరాల్లోకి వెళితే ఐలాపూర్ గ్రామానికి చెందిన సందరగిరి లక్ష్మినర్సయ్య అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా పండ్ల వ్యాపారం చేస్తూ దాదాపు రూ.50 లక్షల రూపాయలు నష్టపోవడం జరిగింది.ఈ క్రమంలో అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత 7 నెలల క్రితం ముంబై లోని అసాంఘీక వ్యక్తులతో పరిచయం ఉన్న రాజుబాయి అలియాస్ గంగారాం ద్వారా ముంబైకి చెందిన నారాయణ,రమేష్,పాటిల్ బిట్లు అలియాస్ బంటిల సహాయంతో ముంబైలో ఒక పిస్టల్‌ను ఒక లక్ష రూపాయలకు కొని ఐలాపూర్‌కు తీసుకొని వచ్చినాడు.ఈ క్రమంలో నిందితుడు ఐలాపూర్,చుట్టు ప్రక్కల గ్రామాలలో వివిధ వ్యక్తులను బెదిరించి,అక్రమ మార్గంలో సులువుగా డబ్బులు సంపాందించాలని ఉద్దేశ్యంతో నిందితుడు ఐలాపూర్ నుండి కోరుట్లకి వస్తుండగా ఐలాపూర్ రైల్వే బ్రిడ్జి దగ్గర నమ్మదగ్గ సమాచారంతో వెహికల్ చెక్ చేస్తున్న కోరుట్ల సిఐ సతీష్ తన సిబ్బందితో నిందితుడిని పట్టుకొని అతని వద్ద నుండి 1 పిస్టల్(ఆటో పిస్టోల్ మేడ్ ఇన్ యుఎస్ఎ),2 మాగ్జిన్‌లు,3 బుల్లెట్లును (కెఎఫ్ 7.65 లైవ్ రౌండ్స్),ఒక సెల్‌ఫోన్‌ను,ఒక మోటర్ సైకిల్‌ను పంచుల సమక్షంలో స్వాధీన పరచుకొని కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం కోరుట్ల సిఐ ప్రవీణ్‌కుమార్ నిందితుడు సందరగిరి లక్ష్మినర్సయ్యను అరెస్టు చేశారు.కాగా చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్పీ రవీంధర్‌రెడ్డి,కోరుట్ల సిఐ ప్రవీణ్‌కుమార్,కోరుట్ల ఎస్సై సతీష్,సిబ్బంది సత్తయ్య,సంతోష్,కేశవ్,సాగర్,శ్రీనులను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అభినందించారు.చట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజానీకానికి వారి భద్రతకు భంగం కలిగించే వారిపై పటిష్టంగా నిఘా పెట్టడం జరిగిందిని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.









# మన ఊరు మన బడి సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** మన ఊరు మన బడి, సబ్ సెంటర్ల భవనాలు త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఏఈఓలు, ఎస్ఎంసి చైర్మన్‌లతో మన ఊరు మనబడి సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో చేపడుతున్న సబ్ సెంటర్‌లు, పాఠశాలల పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, పాఠశాలలో పేయింటింగ్, లైటింగ్ పనులను పూర్తిచేయాలని, జిల్లాలో ప్రతి మండలంలో మంజూరైన పాఠశాలలు, హెల్త్ సబ్ సెంటర్‌ల నిర్మాణ పనులకు సంబంధించిన పనులు చేపట్టాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపడుతున్న పనులను పూర్తిచేసి జాతీయ విద్యాదినోత్సవం జూన్ 20 లోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని, జూన్ 10 నాటికి హెల్త్ సెంటర్‌ల నిర్మాణాలను పూర్తిచేయాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఈఈలు, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సకాలంలో విద్యా సంస్థల యాజమానులు బస్సుల ఫిట్నెస్ సర్టిఫికేట్స్ సిద్ధం చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు గురువారం జిల్లాలోని విద్యా సంస్థల స్కూల్ బస్సుల యాజమానులతో సమావేశం నిర్వహించారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ పరీక్షలు గురించి, వాహనాలకు చేయాల్సిన ఏర్పాట్లను గురించి చర్చించారు. పాఠశాలలు తెరిచేలోగా బస్సులను సిద్ధం చేసుకొని, ఫిట్నెస్ సర్టిఫికేట్లు అల్లె శ్రీనివాస్, తోటమల్ల రవి కుమార్, విద్యా సంస్థ యాజమానులు, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ రంజిత్ రెడ్డి, కిషోర్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









